ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 26-06- 2026 | సంపుటి: 17, సంచిక: 83, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## తుంగభద్ర డ్యాం కొత్త

# స్పీల్ వే గేట్లు ప్రారంభం

**మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోంది**

**కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు : సీఎం రేవంత్‌రెడ్డి**

**6 నెలల్లో 33 గేట్ల పునరుద్ధరించాం: సీఎం చంద్రబాబు**

**ముగ్గురం సీఎంలు కలిసి చరిత్ర సృష్టిస్తాం: డీకే శివకుమార్**

**కొప్పల్, జూన్ 25 (ప్రజాకలం) :** తుంగభద్ర గేట్ల పునరుద్ధర ణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహ న ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. గురువారం తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లు ప్రారంభించారు. కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు.

తరువాయి 2వ పేజీలో...

## ఆ వ్యాఖ్యలకు విచారిస్తున్నా..

**పరువు నష్టం కేసు..**

**రాహుల్ గాంధీ విచారం**



**న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రజాకలం) :** కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారుడు కార్తికేయ సింగ్ చౌహాన్ తనపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీ స్పందించారు. కార్తికేయపై చేసిన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేస్తున్నానంటూ మధ్యప్రదేశ్ హైకోర్టులో మరో అప్లికేషన్ దాఖలు చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో

# స్వల్ప ఊరట

**విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని మార్గదర్శకాలపై స్టే**

**వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**




**హైదరాబాద్, జూన్ 25 (ప్రజాకలం) :** తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట దక్కింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని మార్గదర్శకాలపై స్టే విధించింది. వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యశీతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది. మీరు బకాయిలు చెల్లించరు, విద్యార్థుల నుంచి కళాశాలలను ఫీజులు వసూలు చేయవద్దంటే వారు ఎలా నడుపుతారని కోర్టు ప్రశ్నించింది. అలానే ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని అడిగింది. బడ్జెట్ సెషన్ కూడా అయిపోయినట్టు ఉందని, ఇంకా బకాయిలు ఎందుకు రిలీజ్ చేయలేదని ప్రభుత్వాని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. పెండింగ్ బకాయిలు ఎప్పటి లోగా చెల్లిస్తారో తెలపాలని పేర్కొంది.

తరువాయి 2వ పేజీలో...

## ఎస్ఐఆర్ ను సీరియస్‌గా

# తీసుకోవాలి

**- ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలి**

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, జూన్ 25 (ప్రజాకలం) :** ఎస్ఐఆర్ పై అప్రమ త్తంగా ఉ ండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 36 వేలకు పైగా పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఇప్పటికే అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్ఏలను నియమిం చామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## రైతులెవరూ

# భయపడొద్దు

**అందరికీ యూరియా అందిస్తాం**

**దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ**

**ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం జూన్ 25 (ప్రజాకలం) :** జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని చెప్పుకొచ్చారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరికీ కలిపి రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభగా రైతులే నామకరణం చేశారని తెలిపారు. భారత దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో పంటమార్పిడి విధానంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పది వేల ఎకరాలను రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణలోనే అత్యధిక ఆయిల్ ఫాం సాగు జరుగుతోందన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## అక్కసుతోనే అడ్డగోలు మాటలు

**కేటీఆర్, హరీశ్‌పై మహేష్ ఆగ్రహం**



**హైదరాబాద్, జూన్ 25 (ప్రజాకలం) :** తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు.

తరువాయి 2వ పేజీలో...

## రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్‌ను

# బొంద పెట్టిండు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, జూన్ 25 (ప్రజాకలం) :** ప్రభుత్వం లేదు.. పవర్ లేదు కానీ గర్వంగా ఎక్కడనిపిస్తుందంటే ఎమ్మెల్యే పోయి నా.. ఎంపీ పోయినా.. అధికారం పోయినా ఇంతమంది సోదరులు ఇక్కడికొచ్చి మీరు చేస్తున్న ప్రకటన మామూలు ప్రకటన కాదు.. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీ గుండెల్లో రైళ్లను ఉ రికించే గొప్ప దృశ్యం ఇక్కడ కనిపిస్తుందని చేవెళ్ల సమావేశాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మీ అందరికీ తెలుసు మనకు అధికారం పోయి రెండున్నరేళ్లయింది.

తరువాయి 2వ పేజీలో...






## మన వాళ్ల హక్కులను కాపాడటంలో

# వెనక్కు తగ్గేదేలే..

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్, జూన్ 25 (ప్రజాకలం) :** జులై 2వ తేదీన జరిగే భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ స్థానికత విషయంలో మళ్లీ కుట్ర జరుగుతోందని ఆరోపించారు. గురువారం హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని ఎంఎస్‌మక్తాలో పార్టీ జెండా ఆవిష్కరించారు.

తరువాయి 2వ పేజీలో...

## నిజంగానే మనం

# కలిసి ఉన్నామా?

**ఎంవీఏ నేతలను ప్రశ్నించిన ఉద్ధవ్ ఠాక్రే**



**ముంబై, జూన్ 25 :** మహారాష్ట్ర రాజకీయాల్లో మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) భవిష్యత్తుపై మరోసారి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్ష కూటమినిర్వహించిన వ్యూహాత్మక సమావేశానికి 60 మంది ఎమ్మెల్యేల్లో ఏకంగా 23 మంది గైర్హాజరు కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ఎన్సీపీ అధినేత శరద్ పవార్, సీనియర్ నేత జయంత్ పాటిల్ హాజరుకాకపోవడం కూటమిలోని అంతర్గత విభేదాలపై ఊహాగానాలకు బలం చేకూర్చింది. కాంగ్రెస్‌కు చెందిన నానా పటోలే, విజయ్ వడెట్టివార్ కూడా సమావేశానికి రాలేదు. అయితే, వడెట్టివార్ అనారోగ్య కారణాలతో గైర్హాజరైనట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. కాగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కల్, శివసేన (ఉద్ధవ్ వర్గం) నేత సంజయ్ రౌత్ సమావేశంలో పాల్గొన్నారు. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గానికి ఇటీవల మరో భారీ ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎంపీలు ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరడంతో ఎంవీఏలో అసంతృప్తి మంటలు మరింత రాజుకున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఉ ద్ధవ్ ఠాక్రే నిన్న జరిగిన సమావేశంలో భావోద్వేగానికి లోనయ్యారు. 'మనం నిజంగానే కలిసి ఉన్నామా?' అని కూటమి నేతలను ఆయన ప్రశ్నించారు. 'మనం కలిసి ఉన్నామని చెబుతున్నాం. కానీ నిజంగా కలిసి ఉన్నామా?, అసెంబ్లీలో ఒకే స్వరంతో మాట్లాడుతున్నామా?, ప్రజా సమస్యలపై ఉమ్మడిగా పోరాడుతున్నామా?' అని ప్రశ్నించారు.

తరువాయి 2వ పేజీలో...

# తుంగభద్ర డ్యాం కొత్త స్పిల్ వే గేట్లు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

**కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు..**

మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోవడంతో నీరు సముద్రం పాలవుతోందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. RDS కింద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు. చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని తెలిపారు. తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారం..**

రాయలసీమ, తెలంగాణలోని లక్షలాదిమంది రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నీటి సమస్యను పరిష్కరించకపోవడంతోనే పాలమూరు వాసులు వలసలు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. నీటి సమస్యలు ఓ కొలిక్కి వచ్చాయని.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించామని తెలిపా రు. తుంగభద్రలో పూడికతీతకు సంబంధించిన వ్యవహారంపై కేంద్రమంత్రితో చర్చించామని అన్నారు.తుంగభద్ర నది ఒడ్డున జరిగిన చర్చలు అంతరాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక నీటి సమస్యను సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారనే నమ్మకం తమకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**6 నెలల్లో 33 గేట్ల పునరుద్ధరించాం: సీఎం చంద్రబాబు**

రాయలసీమలోని పలు ప్రాంతాలకు సాగునీరు.. మరికొన్ని ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు తుంగభద్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో నదుల అనుసంధానం తన కలల ప్రాజెక్టు అని ఉద్ఘాటించారు. గంగా, గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరగాలని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ 70 ఏళ్ల చరిత్ర ఉన్న ప్రాజెక్టు అని తెలిపారు. తుంగభద్ర తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. అందరూ రైతులకూ నమస్కారాలు అంటూ సీఎం చంద్రబాబు కన్నడలో ప్రసంగించారు. ప్రాజెక్టు నిర్వహణ బాగుంటేనే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతోందని చెప్పారు. 6 నెలల్లో తుంగభద్ర ప్రాజెక్టు 33 గేట్ల పునరుద్ధరించామని వివరించారు. తమిళనాడుకు నీళ్లు ఇవ్వాలని 1983లో నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నీటి సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇవాళ ముగ్గురు సీఎంలు కలవడం చరిత్రాత్మకమని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో వల్ల కొన్ని ప్రాంతాల్లో కరవు సమస్య ఉందని తెలిపారు. నీరు ఉంటేనే చరిత్ర,నాగరికత అని..ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని సీఎం చంద్రబాబు అభివర్ణించారు.

**ముగ్గురం సీఎంలు కలిసి చరిత్ర సృష్టిస్తాం: డీకే శివకుమార్**

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో చరిత్రాత్మక తీర్మానం చేశామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. మూడు రాష్ట్రాల రైతుల కోసం తీసుకున్న నిర్ణయం ఓ చరిత్ర అని తెలిపారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, తాను చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. మూడు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు.

# అక్కసుతోనే అడ్డగోలు మాటలు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇంది రాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

# మన వాళ్ల హక్కులను కాపాడటంలో వెనక్కు తగ్గేదేలే..

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు.

**తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలి..**

ఒకటి నుంచి ఏడోతరగతి వరకు ఎక్కడ చదివినా తెలంగాణలో స్థానికులు అని కోర్టు చెబుతోందని కవిత అన్నారు. తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలని.. మన వాళ్ల హక్కులు కాపాడటంలో వెనక్కు తగ్గేదేలేదని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచమే మహిళలకు వ్యతిరేకంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు భూములు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోందని ప్రశ్నించారు. అనేకమంది ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని తెలిపారు. ఉద్యమకారులు, నిరుద్యోగ సంఘాలతో కలిసి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోబోతున్నామని అన్నారు. ఈ భూములను పేదవాళ్లకు పంచబోతున్నామని వెల్లడించారు. ఉద్యమకారులకు భూమి ఇవ్వకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో పోటీ చేస్తామని కవిత చెప్పుకొచ్చారు.

**నీటి హక్కును కోల్పోతాం..**తుంగభద్రలో మన నీటి వాటాకు తూట్లు పొడిచే పనికి సీఎం రేవంత్‌రెడ్డి మద్దతిచ్చారని కవిత ఆరోపించారు. ఆర్డీఎస్ చుట్టూ కర్ణాటక చేపట్టే ప్రాజెక్టులతో మనం నీటి హక్కును కోల్పోతామని చెప్పుకొచ్చారు. మన హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రి... కర్ణాటక దోపిడీకి వంత పాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఆర్డీఎస్ మీద నిర్మించే ప్రాజెక్టల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకెళ్లారని ప్రశ్నించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ వద్దకు అఖిలపక్షాన్ని సీఎం తీసుకెళ్లి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు అన్యాయం చేయొద్దని కవిత కోరారు.

## ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట

మొదటి పేజీ తరువాయి...

ఈ ఏడాది ఆగస్టు15 లోపు బకాయిలు అన్ని క్లియర్ అవుతాయన్న ప్రభుత్వ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు. ఆగస్టు 15 లోపు బకాయిలు క్లియర్ అయితే ఆరోజే మా పిటిషన్లను వెనక్కి తీసుకుంటామని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు కోర్టుకు తెలిపాయి. మరోవైపు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వానికి, కాలేజ్ యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని వారి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ బకాయిల ద్వారా 2,3,4 ఇయర్ స్టూడెంట్స్ నష్టపోకుండా చూడాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ ఏడాది కాలేజీల్లో చేరుతున్న విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని వారి తరఫు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. హైకోర్టు తదుపరి విచారణను మంగళవారానికి(జూన్ 30) వాయిదా వేసింది.

# ఆ వ్యాఖ్యలకు విచారిస్తున్నా..

మొదటి పేజీ తరువాయి...

తన వ్యాఖ్యలు కార్తికేయను ఉద్దేశించినవి కావని తెలిపారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ప్రమోద్ కుమార్ అగర్వాల్ విచారణ చేపట్టనున్నారు.

**ఏమిటీ కేసు..** 2018లో జాభువాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ పనామా పేపర్ లిక్స్ అంశాన్ని ప్రస్తావించారు. ఆ సందర్భంగా రాహుల్ గాంధీ కార్తికేయ సింగ్ ప్రస్తావన కూడా తేవడంతో ఆయన భోపాల్‌లో ఎమ్మెల్యే-ఎంపీ స్పెషల్ కోర్టును ఆశ్రయించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యల వల్ల తన పరువు దెబ్బతిందని ఆరోపించారు. దీంతో, విచారణకు హాజరు కావాలంటూ ట్రయల్ కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. అయితే, రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లతో పాటు తనపై దాఖలైన పరువు నష్టం కేసును కొట్టేయాలని అభ్యర్థించారు. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తూ తాజాగా మరో అప్లికేషన్ దాఖలు చేశారు. కాగా, రాహుల్ గాంధీ తాజా పిటిషన్‌పై బీజేపీ ఐటీ సెల్ విమర్శలు వ్యక్తం చేసింది.

రాహుల్ గాంధీ ఇప్పటికి ఎన్నో సార్లు ఇలాంటి క్షమాపణలు చెప్పారని కామెంట్ చేసింది. రాహుల్ గాంధీ అసలు కార్తికేయ పేరును ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందని ప్రశ్నించింది. ఆధారాలు లేకుండా ఇలాంటి కామెంట్స్ చేస్తే రాహుల్ విశ్వసనీయతపై సందేహాలు తలెత్తుతాయని విమర్శించింది.

## ఎస్ఐఆర్ ను సీరియస్‌గా తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బిహార్‌లో 76 లక్షల ఓట్లు, పశ్చిమ బెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని.. ఆ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు.

కేరళలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగానే అలర్ట్ కావడంతో కాపాడుకోగలిగామని ఎంపీ వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలోనూ అదే జరగబోతోందన్నారు. నెల రోజుల పాటు జరిగే ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌వోలు మూడు సార్లు ఇంటికి వచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1 కోటి 2 లక్షల ఓట్లను అన్‌మ్యాప్ చేశారని.. అంటే దాదాపు 33 శాతం ఓట్లు అన్‌మ్యాప్ అయ్యాయని తెలిపారు.

## రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్‌ను
# బొంద పెట్టిండు

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల ముందేమో నేను గుంపు మేస్త్రీని. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని ఫోజులు కొట్టిండు. ఇవాళ రియల్ ఎస్టేట్‌ను ఏం చేసిండు మరి.. బొంద పెట్టిండు.. వంద ఫీట్ల అడుగులో పాతిపెట్టే పని చేసిండని మండిపడ్డారు. మన ప్రభుత్వం, పెద్దలు కేసీఆర్ ఉన్నప్పుడు షాబాద్‌లో చందన్ వెల్లిలోకానీ, సీతారాంపూర్‌లో కానీ ఎకరం 30 లక్షలుండేది. కానీ అక్కడ ఇండస్ట్రియల్ పారిశ్రామిక పార్క్ తీసుకొచ్చిన తర్వాత అక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు ఒక మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెల్స్‌ఫన్ ఇతర కంపెనీలు తీసుకొచ్చిన తర్వాత నేడు ఎకరం 3 కోట్లకు తక్కువ షాబాద్‌లో లేని పరిస్థితి ఉంది. అదే రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత లక్షల మంది రియల్ ఎస్టేట్ మీద ఆధారపడి పనిచేసుకునే తమ్ముళ్లు, చెల్లెళ్లందరూ ఇవాళ దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. వాస్తవేంటంటే ఎన్నికలకు ముందు ఎకరం కోటి రూపాయలు పలికింది కూడా ఇవాళ కనీసం రూ.50 లక్షలు, రూ.60 లక్షలకు కూడా కొనేందుకు ఎవరూ సిద్ధంగా లేరన్నారు. దారుణమైన పరిస్థితి ఉంది. ఎందుకీ పరిస్థితి ఉందనేది మనం ఆలోచన చేసుకోవాల్సి ఉందని కేటీఆర్ గుర్తు చేశారు.

# నిజంగానే మనం కలిసి ఉన్నామా?

మొదటి పేజీ తరువాయి...

మరోవైపు పార్టీని వీడిన నేతల గురించి స్పందిస్తూ 'మనతో ఉన్నవారిపై దృష్టి పెట్టాలి. వెళ్లిపోయే వాళ్లని వెళ్లిపోనివ్వండి' అని ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో మహారాష్ట్రలో ఎంవీఏ ఇప్పటికీ కీలక రాజకీయ శక్తే అని ఉద్ధవ్ తేల్చి చెప్పారు. కూటమి భాగస్వామ్య పార్టీలు సంయుక్త సమా వేశాలు, ర్యాలీలు నిర్వహించి మన ఐక్యతను ప్రజలకు మరింత బలంగా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆరుగురు ఎంపీల తిరుగుబాటు అంశం చర్చకు రాలేదని సమాచారం. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధానంగా చర్చ జరిగింది. అయితే రాజకీయ విశ్లేషకులు మాత్రం ఎంవీఏ భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 2022లో ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటుతో శివసేన చీలిపోగా.. 2023లో ఎన్సీపీలోనూ ఇలాంటి పరిణామాలే చోటుచేసుకున్నాయి. ఇప్పుడు మరోసారి శివసేనలో ఎంపీల వలసలు కూటమికి కొత్త తలనొప్పిగా మారాయి. 2019లో ఏర్పడిన ఎంవీఏ కూటమి మొదటి నుంచే సిద్ధాంతపరమైన విభేదాలతో విమర్శలు ఎదుర్కొంది. కాంగ్రెస్, ఎన్సీపీ వంటి లౌకికవాద పార్టీలతో హిందుత్వ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లిన శివసేన చేతులు కలపడం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. బీజేపీని అధికారానికి దూరంగా ఉంచడమే ఈ కూటమి ప్రధాన లక్ష్యమన్న విమర్శలూ వచ్చాయి. అయితే నాలుగేళ్లుగా ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంటూ వచ్చిన ఎంవీఏ ఇప్పుడు మరికొన్ని కీలక పరిణామాలను ఎదుర్కొంటోంది. వరుస తిరుగుబాట్లు, నేతల అసంతృప్తి, సమావేశాలకు గైర్హాజరు అవుతున్న కీలక నాయకులు వంటి అంశాలు చూస్తే మహా వికాస్ అఘాడి బండి పట్టాలు తప్పే ప్రమాదం ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## కలం కౌంటర్







## 1,000 ఏళ్ల తర్వాత బయటపడిన ప్రాచీన నగరం!

మెక్సికో సిటీ, జూన్ 25: చారిత్రక పరిశోధనల్లో సరికొత్త అధ్యాయం లిఖిస్తూ.. దక్షిణ మెక్సికోలోని దట్టమైన అడవుల లోపల వెయ్యి సంవత్సరాలకు పైగా ఎవరి కంటికీ పడకుండా దాగున్న ఒక ప్రాచీన 'మాయా' నగరం వెలుగుచూసింది. ఇటీవలి కాలంలో జరిగిన అత్యంత కీలకమైన పురాతన ఆవిష్కరణలలో ఒకటిగా నిపుణులు దీనిని అభివర్ణిస్తున్నారు. మెక్సికోలోని కాంపెచే రాష్ట్రంలో ఉన్న 'కలాక్‌ముల్ బయోస్ఫియర్ రిజర్వ్' అనే మారుమూల అటవీ ప్రాంతంలో ఈ నగరాన్ని కనుగొన్నారు. ఈ నగరానికి 'మినాన్‌బే' అని పేరు పెట్టారు. యుకాటెక్ మాయా భాషలో దీనికి 'దారి లేని చోటు' అని అర్థం. ఈ నగరానికి చేరుకోవడానికి పరిశోధక బృందం ఎంతటి కఠినమైన సవాలునుఎదుర్కొందో ఈ పేరే తెలియజేస్తోంది.

**ముప్పై ఏళ్ల పరిశోధనకు లభించిన ఫలితం**

మెక్సికో, స్లోవేనియా దేశాలకు చెందిన ఉమ్మడి పరిశోధక బృందం ఈ అద్భుత నగరాన్ని కనుగొంది. స్లోవేనియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ ఆర్ట్స్ పరిశోధనా కేంద్రానికి చెందిన ప్రముఖ పురాతత్వ శాస్త్రవేత్త ఇవాన్ స్ప్రాజ్క్ నాయకత్వంలో, సెంట్రల్ మాయా లోలాండ్స్‌లో గత మూడు దశాబ్దాలుగా సాగుతున్న పరిశోధనలకు ఈ ఆవిష్కరణ ఓ మకుటాయమానంగా నిలిచింది. మెక్సికో జాతీయ మానవశాస్త్ర, చరిత్ర సంస్థ అనుమతితో ఈ యాత్రను చేపట్టారు.

**ఈ నగరంలో ఏం దొరికింది?**

పరిశోధకులు దట్టమైన అడవులను నరుక్కుంటూ, ఆల్-టెర్రైన్ వాహనాలు, కాలినడకన తీవ్రమైన ఉష్ణమండల వాతావరణాన్ని తట్టుకుంటూ ఈ ప్రదేశానికి చేరుకున్నారు. అక్కడ వారికి లభించిన నిర్మాణాలు అబ్బురపరిచాయి.

భారీ పిరమిడ్ దేవాలయం: ఓ నాలుగు అంతస్తుల భవనం ఎత్తుతో.. దాదాపు 43 అడుగుల ఎత్తైన పిరమిడ్ దేవాలయం ఇక్కడ కనిపించింది. ఇది 7 నుంచి 12వ శతాబ్దానికి చెందిన ప్రసిద్ధ 'రియో బెక్' నిర్మాణ శైలిని పోలి ఉంది.

శిల్పకళా ఖండాలు: ఇక్కడ 14 బలిపీఠాలు, రాతి స్తూపాలు బయటపడ్డాయి.

నగర ప్రణాళిక: అంతరిక్షం నుంచి లైడార్ స్కానింగ్‌సాంకేతికతను ఉపయోగించి చూసినప్పుడు.. ఈ నగరం సుమారు 15 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నట్లు తెలిసింది. ఇందులో పెద్ద కూడళ్లు, రాచభవనాలు, మతపరమైన కట్టడాలు, టెర్రస్‌లు ఉన్నాయి.

నీటి నిర్వహణ వ్యవస్థ: వ్యవసాయం, దైనందిన అవసరాల కోసం చిత్తడి నేలలు, హైడ్రాలిక్ కాలువలతో కూడిన అద్భుతమైన నీటి నిర్వహణ వ్యవస్థను వీరు ఏర్పాటు చేసుకున్నారు.

**ఈ ఆవిష్కరణ ఎందుకు అంత ప్రత్యేకం?**

సాధారణంగా ఇలాంటి ప్రాచీన నగరాలు బయటపడినప్పుడు అక్కడ దొంగతనాలు జరగడం లేదా కలప నరకడం వల్ల కట్టడాలు దెబ్బతినడం జరుగుతుంది. కానీ, మినాన్‌బే నగరం దట్టమైన అడవిలో ఉండటం వల్ల గత 1,000 ఏళ్లుగా ఎలాంటి మానవ ప్రవేయం లేకుండా, దొంగతనాలకు గురికాకుండా పూర్తిగా సురక్షితంగా బయటపడింది.

**నగర వైభవం - పతనం**

ఈ నగరం క్రీ.శ 600 - 900 మధ్య కాలంలో వర్ధిల్లి ఉంటుందని అంచనా. ఆ సమయంలో మాయా నాగరికతలో చాలా మంది ప్రజలు ఉండేవారు. ఈ నగరం నాటి ప్రాంతీయ వ్యవసాయం, వాణిజ్య నెట్‌వర్క్‌లలో కీలక పాత్ర పోషించి ఉండవచ్చు. అయితే, ఇక్కడి కట్టడాలపై కొన్ని ఉద్దేశపూర్వక నష్టాలు కనిపించడాన్ని ఆధారంగా చేసుకుని, ఆ తర్వాత కాలంలో బయటివాళ్ల దాడి లేదా అంతర్గత యుద్ధాల వల్ల ఈ నగరం అంతరించిపోయి ఉండవచ్చని పురాతత్వ శాస్త్రవేత్త వితాన్ వుజనోవిక్ బృందం భావిస్తోంది.

లిడార్ సాంకేతికత సాయంతో అడవుల కింద దాగున్న నగర రహస్యాలను కనుగొన్న శాస్త్రవేత్తలు, రాబోయే రోజుల్లో ఇక్కడ మరిన్ని తవ్వకాలు జరపడం ద్వారా మాయా ప్రజల జీవన విధానం, రాజకీయ మార్పులు, వారి నాగరికత పతనానికి గల కారణాలపై మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తాయని నమ్ముతున్నారు.

# రైతులెవరూ భయపడొద్దు

మొదటి పేజీ తరువాయి...

రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. ఏడు రకాల వరి అందుబాటులో ఉందని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా ఉంచుతున్నా రని... నిల్వ చేసి అధిక ధరలకు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ కూడా భయపడవద్దని.. అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని.. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. యూరియా కోసం తెచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని ప్రధాని మోదీ కూడా ప్రశంసించే పరిస్థితి ఉందన్నారు రైతాంగం పాడి పంటపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అత్యధికంగా పురుగుల మందులు వాడుతున్నారని ఇక్కడి పంటలను విదేశాలు రిజెక్ట్ చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం కష్టంలో ఉందని, నిధుల కొరత ఉందని అయినా రైతాంగానికి అండగా ఉండాలని అప్పుచేసి మరీ రైతుభరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 28న రైతు ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 28, 29 రెండు రోజుల పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంటారన్నారు. 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ జరుగుతుందనిమంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## నల్గొండలో నలుగురు హత్య..
# కేసులో వీడిన మిస్టరీ

హైదరాబాద్: నల్గొండ జిల్లాలో సంచలనం రేపిన హత్యల కేసులో పురోగతి లభించింది.గత శుక్రవారం తెలంగాణ కాలనీలోని ఒక ఇంట్లో కుళ్ళిన స్థితిలో ఉన్న నాలుగు మృతదేహాలు లభ్యమైన ఘటనకు సంబంధించిన మిస్టరీ వీడిందని పోలీసులు తెలిపారు. ఈ నేరంలో మరణించిన మహిళ కుమార్తె, అల్లుడి ప్రమేయం ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మరణించిన వారిని మహ్మద్ సుల్తాన్, అతని భార్య హసీనా, ముజ్జమిల్, అఫ్రాజాగా గుర్తించారు. వీరు నలుగురూ తమ నివాసంలోనే గుర్తుతెలియని దుండగుల చేతిలో హత్యకు గురైనట్లు సమాచారం.

ఈ హత్యలకు ఆస్తి వివాదమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. నివేదికల ప్రకారం, హసీనా కుమార్తె, అల్లుడితో సహా ఎనిమిది మందిని ఈ కేసులో అదుపులోకి తీసుకున్నారు. హసీనాకు గతంలోనే వివాహం జరిగిందని, ఆ వివాహం ద్వారా ఆమెకు ఒక కుమార్తె ఉందని విచారణలో వెల్లడైంది. ఆమె సుమారు రూ. కోటి విలువైన ఆస్తిని కలిగి ఉన్నట్లు సమాచారం. తన ఆస్తిని సుల్తాన్, ముజ్జమిల్, అఫ్రాజాలతో పంచుకోవాలని హసీనా అనుకుంటున్న విషయం ఆమె కుమార్తెకు తెలిసిందని పోలీసులు గుర్తించారు. ఆస్తుల విభజన ప్రతిపాదనపై ఆగ్రహం చెందినట్లు భావిస్తున్న కుమార్తె, ఆమె భర్త, ఆ కుటుంబాన్ని అంతం చేయడానికి హైదరాబాద్‌లోని పాతబస్తీ ప్రాంతానికి చెందిన ఆరుగురు వ్యక్తులను నియమించుకున్నట్లు సమాచారం. దీనిపై తదుపరి విచారణ జరుగుతోందని పోలీసులు తెలిపారు.

## ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**- యూపీపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కరపత్రం విడుదల**

జగిత్యాల ప్రతినిధి జూన్ 25 (ప్రజాకలం)

జిల్లాలో డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వ అత్యున్నత సేవలైన సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించేందుకు



షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్వహిస్తున్న 10 నెలల ఉచిత రెసిడెన్షియల్ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్ కం మెయిన్స్ కోచింగ్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కలెక్టరేట్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, స్టడీ మెటీరియల్, పాకెట్ మనీ, డిజిటల్ లైబ్రరీ వంటి సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ అభ్యర్థులు జూలై 12వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్‌కుమార్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



జగిత్యాల్ ప్రతినిధి జూన్ 25 (ప్రజాకలం)

మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మమేకమై వారికి పాఠాలు బోధించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసుకుంటూ విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించేందుకు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల పరిశుభ్రత, నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్, విద్యార్థినుల సంక్షేమానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినుల కోసం అదనపు డార్మెటరీ అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, తహసీల్దార్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను విస్మరిస్తున్న సర్కార్

**- బీజేపి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్**

ఎండపల్లి, జూన్ 25 : ( ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్రం లో నిరు



ద్యోగ యువతను కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విస్మ రించిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ధర్మపురి నియోజ కవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్ని కలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ లన్నీ రేవంత్ రెడ్డి సర్కార్ అటకెక్కించిందని కొమ్ము రాంబాబు యాదవ్ పేర్కొన్నారు. గాంధీ భవన్ సాక్షిగా జీవో నం 46 ను సవ రించి ఉద్యోగ అవకాశాల్లో వయోపరిమితి పెంచుతా మని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తా మని మోసపూరిత హామీ లిచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ నిరుద్యోగ యువత ను పూర్తిగా విస్మరించిందని వాపోయారు. గత రెండేళ్ల నుండి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం పడి గాపులు కాస్తూ ఇంటికి దూరంగా పట్టణాల్లో అద్దె ఇళ్లలో ఉంటూ పుస్తకాల తో కుస్తీ పడుతున్న యువత ఆశలపై నీళ్లు చల్లి ప్రభుత్వం అన్యాయం చేయడం దారుణమన్నారు. రాష్ట్రం లో సుమారుగా 30 లక్షలకు పైగా ఉన్న నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫి కేషన్ లు జారీ చేసే వరకు నిరుద్యోగ యువతకు మద్దతుగా బీజేపి పక్షాన పోరాటం చేస్తామని ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ తెలిపారు.

## డ్రైనేజీ కల్వర్టుపై అక్రమ నిర్మాణం తొలగించాలి

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 25 (ప్రజాకలం) పట్టణంలోని 7వ వార్డుకు చెందిన ప్రజలు తమ ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్



మేనేజర్ వెంకటలక్ష్మికి గురువారం వినతిపత్రం అందజేశారు. సుమారు 20 సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీ కల్వర్టును ఆక్రమించి, ఇంటి నిర్మాణానికి అనుమతి పొంది అనంతరం వ్యాపార సముదాయాన్ని నిర్మించారని ఆరోపించారు. ఈ నిర్మాణం కారణంగా డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లక అక్కడే నిల్వ ఉంటోందని, దాంతో మురుగు నీరు ఇళ్లలోకి చేరి దుర్గంధం వ్యాపిస్తోందని పేర్కొన్నారు. మురుగు నీరు చుట్టుపక్కల ప్రాంతాలకు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నివాసయోగ్యం కాని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకుని డ్రైనేజీ ద్వారా నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి వేణు, నర్సు, నవ్య, సఫియా బేగం, మనోహర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ నుండి ఆపరేషన్ కగార్ వరకు హక్కుల హననం

**- పౌరహక్కుల సంఘం రౌండ్ టేబుల్ సమావేశం**



పెద్దపల్లి,జూన్ 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

1975లో విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని,పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందిరా ఎమర్జెన్సీ నుండి మోడీ ఆపరేషన్ కగార్ వరకు–పౌరహక్కుల ఉల్లంఘనలు అనే అంశంపై జరిగిన ఈ సమావేశానికి పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ 1975 నాటి ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని పేర్కొంటూ, అప్పట్లో ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసి,వేలాది మంది రాజకీయ నాయకులు,కార్యకర్తలను జైలుపాలు చేసిన ఘటనలను గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో అటువంటి నిర్బంధ ధోరణులే భిన్న రూపాల్లో కొనసాగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేస్తూ, భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసేవారిని దేశద్రోహులుగా,ఉగ్రవాదులుగా ముద్రవేస్తూ అణచివేస్తోందని వారు విమర్శించారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ ప్రాంతాల్లో చేపట్టిన సైనిక చర్యలు స్థానిక ప్రజల రాజ్యాంగబద్ధ హక్కులను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయని వారు మండిపడ్డారు. దేశంలో దళితులు, ఆదివాసీలు,మైనారిటీలు మరియు మహిళలపై పెరుగుతున్న దాడుల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన వక్తలు, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,ప్రజలు,మేధావులు, విద్యార్థి, యువజన మరియు మహిళా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం,రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ముడిమడుగుల మల్లన్న,పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్,సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి అశోక్,జిల్లా కమిటీ సభ్యులు అంజన్న, సీఎల్సీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిరాజుల సంపత్,జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్,బండారి రాజలింగు,టీపీఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జైపాల్ సింగ్,సామాజిక ఉద్యమకారులు ఎరుకల రాజన్న,ప్రజా సంఘాల నాయకులు రామిల్ల బాపు, యాదన్న,సమ్మన్న, దస్తగిరి,శంకరయ్య, పొలాస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంకం రాహుల్ మృతి పై విచారణ జరపాలి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 25 (ప్రజాకలం) హైదరాబాద్‌లో బీటెక్ చదువుతూ అదృశ్యమై, అంకం రాహుల్ (24)ఆంధ్రప్రదేశ్ లోని సింగరాయకొండ ప్రాంతంలో అనుమానస్పద మృతి చెందిన సంఘటనపై గురువారం కోరుట్లలో కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన అంకం రాహుల్ (24) మరణం హత్యేనని ఆరోపిస్తూ, ఘటనపై పూర్తిస్థాయి న్యాయ విచారణ జరిపించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గురువారం డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ మరణానికి సంబంధించిన నిజానిజాలను వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చలో కోరుట్ల పేరుతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడి మరణంపై నిష్పక్షపాత విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం, ఉన్నతాధికారులను వేడుకున్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చేపట్టిన ఆందోళనతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నిరసనకారులతో చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. రాహుల్ మరణానికి సంబంధించిన కేసును పారదర్శకంగా విచారించి నిజాలు బయటపెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కాగా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన అంకం రాహుల్ (24) మరణం హత్యేనని ఆరోపిస్తూ, ఘటనపై పూర్తిస్థాయి న్యాయ విచారణ జరిపించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గురువారం డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ మరణానికి సంబంధించిన నిజానిజాలను వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ "చలో కోరుట్ల" పేరుతో





భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడి మరణంపై నిష్పక్షపాత విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం, ఉన్నతాధికారులను వేడుకున్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చేపట్టిన ఆందోళనతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నిరసనకారులతో చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. రాహుల్ మరణానికి సంబంధించిన కేసును పారదర్శకంగా విచారించి నిజాలు బయటపెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కాగా రాష్ట్రానికి చెందిన చెందిన అంకం రాహుల్ (24) ఆంధ్రప్రదేశ్‌లోని సింగరాయకొండ ప్రాంతంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన విదితమే.

# గంజాయి తరలిస్తున్న యువకుడి అరెస్ట్

**- 97.87 గ్రాముల ఎండు గంజాయితో పాటు ఒక పల్సర్ బైక్‌ను సీజ్**

**- పెద్దపల్లి పట్టణ ఎస్ఐ కే.నరేష్**

పెద్దపల్లి పట్టణ పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న ఓ యువకుడిని టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పెద్దపల్లి పట్టణ ఎస్ఐ కే.నరేష్ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా మంథని మండలం అక్కేపల్లికి చెందిన షేక్ ఖలీం (24)ప్రస్తుతం రామగిరి మండలం నాగేపల్లిలో నివాసం ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. గత రెండేళ్లుగా గంజాయికి బానిసైన ఖలీం,తన జల్సాలకు డబ్బులు సరిపోక సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గత ఆరు నెలలుగా ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నాడు. పెద్దపల్లి పట్టణం చందపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న షేక్ ఇమ్రాన్ అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి,రామగిరి పరిసర ప్రాంతాల్లో దానిని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. ఇదే క్రమంలో షేక్ ఇమ్రాన్ వద్ద గంజాయి కొనుక్కుని తన పల్సర్ బైక్‌పై రామగిరి వైపు వెళుతుండగా,బండారికుంట శివారులోని ధర్మారం బైపాస్ రోడ్‌లో గురువారం పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతన్ని



వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి 97.87 గ్రాముల ఎండు గంజాయితో పాటు ఒక పల్సర్ బైక్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. పట్టుబడిన నిందితుడిని రిమాండ్ నిమిత్తం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. గంజాయి తరలిస్తున్న నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ కే.నరేష్, పోలీస్ కానిస్టేబుళ్లు ప్రభాకర్,అనిల్ కుమార్,రియజుద్దీన్‌లను పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఓటరు పరిశీలనలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలి : జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 25 (ప్రజాకలం) ఎస్ఐఆర్ (ఓటరు పరిశీలన) కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి మున్సిపల్ పరిధి 6వ వార్డులో గురువారం నిర్వహించిన ఓటరు పరిశీలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఓటరు పరిశీలన కార్యక్రమం ప్రారంభమైందని, ఈ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు, బూత్ స్థాయి ఇన్‌చార్జులు పకడ్బందీగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో ఒక్క ఓటు కూడా అక్రమంగా తొలగించబడకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఓటర్ల జాబితా పరిశీలనలో ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగుతున్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దాని పరిరక్షణకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, 6వ వార్డు ఇన్‌చార్జ్ బూర మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, బీఎల్‌ఏలు రజిత, మేఘన, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, కౌన్సిలర్ అజయ్, జెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**- మెట్‌పల్లి సీఐ సురేష్ బాబు**

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 25 (ప్రజాకలం): సరదాగా ప్రారంభమైన గంజాయి అలవాటు వ్యసనంగా మారి జీవితాలను దుర్భరం చేస్తుందని, యువత




మత్తు పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని మెట్‌పల్లి సీఐ సురేష్ బాబు అన్నారు. గురువారం మెట్ పల్లి పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కొంతమంది యువత వివిధ రకాల మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువతను ఉన్నత లక్ష్యాల సాధనకు దూరం చేస్తోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, వారి రోజువారీ అలవాట్లు ఎలా ఉన్నాయనే విషయాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. గంజాయి వ్యసనం కారణంగా రేపటి యువత నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సీఐ సురేష్ బాబు సూచించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ముఖ్యంగా గంజాయి రవాణా, విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయిని పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. గంజాయి నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా ఈగిల్ టీమ్‌ను ఏర్పాటు చేసి నిఘా చర్యలను ముమ్మరం చేసిందని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని సీఐ సురేష్ బాబు పేర్కొన్నారు.

## డార్మెటరీ నిర్మాణానికి నిధులు మంజూరు

జగిత్యాల ప్రతినిధి జూన్ 25 (ప్రజాకలం)

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినుల వసతి సౌకర్యాల మెరుగుదల కోసం అదనపు డార్మెటరీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు డార్మెటరీ అవసరాన్ని గురువారం నాడు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీకి వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని అధికారులను ఆదేశించి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేశారు. కాగా డార్మెటరీ నిర్మాణానికి అనుమతి లభించడంతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినుల వసతి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనున్నందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల

ఎండపల్లి, జూన్ 25 :( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం లో వివాహ వేడుక ల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి అభిమాని సింగతి రాజలింగయ్య కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలిపారు. మద్దుల గోపాల్ రెడ్డి వెంట ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్, గాజుల విజయ్, అంజి, గెల్లు శ్రీనివాస్, మద్దుల గోపాల్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



ప్రజా కలం
శుక్రవారం, జూన్ 26, 2026

# లక్షల లెక్కలు కాగితాలపై..
## కోట్ల లెక్కలు క్షేత్రస్థాయిలో!

మనం ఎప్పుడూ కొన్ని తప్పుడు ప్రశ్నలు అడుగుతూంటాం.ఒక ఎంపీ జీతం ఎంత? ఒక ఎమ్మెల్యేకు ఎన్ని అలవెన్సులు వస్తాయి? ప్రజాప్రతినిధులకు ఎన్ని సౌకర్యాలు ఉన్నాయి? ఇలాంటివే సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో, టీ స్టాళ్ల దగ్గర ఈ చర్చ ఎక్కువగా జరుగుతుంది. కానీ ఈ క్రమంలో అవసరమైన ఓ ప్రశ్న మాత్రం ఎక్కడో మిస్సవుతోంది. అదేంటో తెలుసా? ఒక ఎంపీ కావడానికి ఎంత ఖర్చవుతుంది? ఒక ఎమ్మెల్యే సీటు గెలవడానికి ఎంత డబ్బు ఖర్చవుతుంది అని. ఎందుకంటే ..2024 ఎన్నికల్లో భారతదేశం ఖర్చు చేసిన మొత్తం అమెరికా ఎన్నికల ఖర్చును కూడా దాటిపోయింది. అదెంత..అలా ఎలా జరిగింది అంటారా? దేశం మొత్తం కలిపి 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఖర్చైన మొత్తం డబ్బు దాదాపు 1.35 లక్షల కోట్లు అని నివేదికలు చెబుతున్నాయి. ఈ సంఖ్య ఎంత పెద్దదంటే? భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు? ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రజాస్వామ్యంగా కూడా మారుతోందా అనే ప్రశ్నను లేవనెత్తే స్థాయిలో ఉంది.ఎన్నికల ఖర్చు గ్రాఫ్ 2014–30,000 కోట్లు 2019 –60,000 కోట్లు 2024 –1,35,000 కోట్లు అంటే కేవలం 10 ఏళ్లలో ఎన్నికల ఖర్చు నాలుగు రెట్లు పెరిగిందిఎన్నికల సంఘం ప్రకారం ఒక లోక్‌సభ అభ్యర్థి గరిష్టంగా 95 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలి. ఎమ్మెల్యే అభ్యర్థులకు కూడా పరిమితి ఉంది. కాగితాలపై చూస్తే అంతా బాగానే కనిపిస్తుంది. కానీ రాజకీయాలను దగ్గరగా గమనించే వారికి ఒక విషయం స్పష్టంగా తెలుసు.ఎన్నికలు నామినేషన్‌తో మొదలవ్వవు. దానికి నెలల ముందు నుంచే మొదలవుతాయి. ప్రచారానికి టీమ్ లు , సోషల్ మీడియా టీమ్‌లు, సర్వేలు, వ్యూహకర్తలు, కార్యకర్తల నిర్వహణ, సమావేశాలు, ర్యాలీలు ఇవన్నీ అధికారిక లెక్కల్లో కనిపించవు.అందుకే ఒక తీవ్రమైన పోటీ ఉన్న ఎంపీ స్థానం కోసం 30 కోట్ల నుంచి 50 కోట్ల వరకు ఖర్చవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని అసెంబ్లీ స్థానాల్లో కూడా ఖర్చు 10 కోట్ల నుంచి 25 కోట్ల వరకు వెళ్తోందని అంచనాలు ఉన్నాయి.ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే పోస్టర్లు, పాంప్లేట్లు, కొన్ని సభలు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. డిజిటల్ వార్ రూమ్స్. డేటా అనలిటిక్స్. మీడియా ప్రకటనలు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు. ప్రత్యేక పీఆర్ టీమ్ లు. హెలికాప్టర్లు. భారీ కాన్వాయ్‌లు. వేలాది మంది కార్యకర్తల నిర్వహణ. ఇవన్నీ చూస్తే ఎలక్షన్స్ ఇప్పుడు కార్పొరేట్ మార్కెటింగ్ క్యాంపెయిన్ గా అనిపిస్తున్నాయి. ఖచ్చితంగా చెప్పాలంటే ఒక కంపెనీ తన ఉత్పత్తిని అమ్మడానికి ఎంత ప్లాన్ చేస్తుందో రాజకీయ పార్టీలు కూడా ఓటును పొందడానికి అంతే ప్రణాళికతో పనిచేస్తున్నాయి.సంఖ్య వినడానికి పెద్దగా అనిపిస్తుంది. కానీ దాని పరిమాణం అర్థం కావాలంటే మరో కోణంలో చూడాలి. ఆ డబ్బుతో వేలాది ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించవచ్చు. వందలాది ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మించవచ్చు. లక్షల మంది విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించవచ్చు. కానీ ఆ మొత్తం డబ్బు కేవలం కొన్ని వారాల ఎన్నికల ప్రచారంలో ఖర్చయిందంటే ఆశ్చర్యం వేస్తుంది. ఇవి లేకుండా ఎన్నికలలో పోటీ చెయ్యలేమా అంటే..పోటీ ప్రపంచంలో తప్పదు అంటారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం, బంగారం, బహుమతులు పట్టుబడ్డాయనే వార్తలు మనం తరచూ చూస్తుంటాం. కానీ వాటి మొత్తం విలువ ఎప్పుడైనా గమనించారా? 2019 ఎన్నికల్లో సీజ్ చేసిన నగదు, బంగారం, మద్యం, డ్రగ్స్ తదితర వస్తువుల విలువ 3,477 కోట్లు.2024లో అది 10,000 కోట్లకు పైగా చేరింది.అంటే ఐదేళ్లలో దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. పట్టుబడింది ఇంత ఉంటే పట్టుబడనిది ఎంత ఉంటుంది? ఒక్కసారి ఆలోచించండి.మనం ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌కు వెళ్తాం. కొన్ని నిమిషాల్లో పని అయిపోతుంది. కానీ ఆ ఒక్క ఓటు కోసం రాజకీయ వ్యవస్థ ఎంత ఖర్చు పెడుతోందో లెక్కలు తెలిస్తే మతిపోతుంది. అంచనాల ప్రకారం 2024 ఎన్నికల్లో ఒక్కో ఓటరుపై సగటున దాదాపు 1,400 ఖర్చయింది. అంటే నలుగురు ఓటర్లు ఉన్న ఒక కుటుంబం కోసం సగటున 5,600.ఒక ఓటు కోసం ఇంత ఖర్చు పెట్టే వ్యవస్థ ఆ ఓటు వెనుక ఉన్న పౌరుడి జీవితాన్ని మెరుగుపరచడానికి ఎంత ఖర్చు పెడుతోంది అని ప్రజాస్వామ్యం అందరికీ అవకాశం ఇవ్వాలి. కానీ ఎన్నికలు రోజు రోజుకీ మరింత ఖరీదైనవిగా మారుతున్న కొద్దీ ఒక ప్రమాదం పెరుగుతోంది. సామర్థ్యం ఉన్నవాళ్లు కాదు సంపద ఉన్నవాళ్లు ముందుకు వచ్చే పరిస్థితి ఏర్పడుతోంది.ఎన్నికలు అంటే అభ్యర్థుల మధ్య పోటీగా కాకుండా ఆర్థిక శక్తుల పోటీగా మారే ప్రమాదం వచ్చేసింది. ఈ క్రమంలో రాజకీయాల్లోకి రావాలనుకునే ఒక సాధారణ ఉపాధ్యాయుడు, ఒక రైతు, ఒక సామాజిక కార్యకర్తకు నిజంగా అవకాశం ఉంటుందా అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే నాయకుల జీతాలను మాత్రమే కాదు ఎన్నికల్లో ప్రవహిస్తున్న డబ్బును కూడా ప్రశ్నించారు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మందమకరందు



నిర్మల్ జూన్ 25 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (నిర్మల్ బాలురు), సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో, ప్రాజెక్టు అధికారి మందమకరందు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భనలో ఆయన పాఠశాల రిజిస్టర్లను పరిశీలించడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, తరగతి గదులను పరిశీలించారు. అలాగే వంటగది, భోజనశాల మరియు మరుగుదొడ్ల పరిస్థితులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలంటూ ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, శారీరక అభివృద్ధి దృష్ట్యా ఆహారంలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన ప్రాజెక్టు అధికారి మందమకరందు వారికి ప్రేరణాత్మక పాఠాలు బోధించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేయాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటి నిలువ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. నీటి నిల్వ వల్ల దోమలు పెరిగే అవకాశం ఉందని, తద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా, వంటగది ఆవరణలో పోషక విలువలు గల ఆకుకూరలు మరియు కూరగాయల మొక్కలను పెంచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎటువంటి రాజీ లేకుండా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జూన్ 15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో బైంసా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాలను సందర్శించి వాటి ప్రస్తుత స్థితిగతులను పరిశీలించారు. ఈ వారాంతంలో జరగనున్న మంత్రి పర్యటన సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అనంతరం అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని



ఆదేశించారు. అంతకుముందు బైంసా మున్సిపాలిటీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, మున్సిపల్ కమిషనర్ సిద్ధిఖా కుతిజా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మత్తుకు దూరం.. ప్రగతికి బాటలు




### - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జూన్ 25 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాల దిశగా పయనించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పిలుపునిచ్చారు. 'మిషన్ పరివర్తన'లో భాగంగా స్థానిక దీక్ష జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్ – వికసిత్ భారత్ కి పెహచాన్' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత యాంత్రిక జీవనశైలి, ఒత్తిడి కారణంగా యువత మత్తు పదార్థాల బారిన పడుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిస కావడం అంటే జీవితాన్ని నాశనం చేసుకోవడమేనని, దీని నుంచి బయటపడటానికి యువత దృఢ సంకల్పంతో ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు బానిస కాకుండా, విలువైన సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని, గొప్ప శాస్త్రవేత్తలు, సంఘసంస్కర్తల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని హితవు పలికారు. పేదరికం, చదువుల ఒత్తిడి, ఇతరులతో అనవసరమైన పోలికల వల్లే మానసిక ఆందోళనకు గురై యువత తప్పుడు మార్గాల్లో పయనిస్తున్నారని కలెక్టర్ విశ్లేషించారు. వ్యతిరేక ఆలోచనలు రాకుండా, అభ్యాసంలో నిమగ్నమై ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి సందేహాలకు సమాధానాలిచ్చారు. అనంతరం అందరితో కలిసి నషా ముక్త్ భారత్ (మత్తు రహిత భారత్) కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి పరశురాం, మానసిక వైద్యులు అల్లాడి సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించేది లేదు**

కలెక్టరేట్‌లో అన్ని విభాగాల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల సూపరిండెంట్లు, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ భారతి కింద స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశిత గడువు 60 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి విభాగానికి సంబంధించిన రికార్డులను క్రమం తప్పకుండా పరిశీలించి, ఎప్పటికప్పుడు నవీకరించడంతో పాటు సక్రమంగా భద్రపరచాలని సూచించారు. కలెక్టరేట్ ఉద్యోగుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని హెచ్చరించారు.

ప్రతి విభాగం పరిధిలోని ఉద్యోగుల వివరాలు, పెండింగ్ అంశాలపై సమగ్ర సమాచారం సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్, వివిధ విభాగాల సూపరిండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి



గొల్లపల్లి జూన్ 25 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో స్థానిక ఎస్సై ఎం. కృష్ణ సాగర్ రెడ్డి విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక , సామాజిక తీవ్రమైన నష్టాలు కలుగుతాయని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, మంచి భవిష్యత్తు కోసం చెడు అలవాట్లు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా వినియోగించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ప్రజలందరూ మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖకు సహకరించి, డ్రగ్స్ రహితంగా సమాజంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్ఐ పిలుపునిచ్చారు

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

– షాద్‌నగర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి
– జాతీయ టీకా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

షాద్‌నగర్ జూన్ 25 ప్రజాకలం : ప్రతినిధి జూన్ 28న నిర్వహించనున్న జాతీయ టీకాకరణ దినోత్సవం (పల్స్ పోలియో) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన డాక్టర్ విజయలక్ష్మి, 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా







పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, భవిష్యత్తులో వైరస్ పునరాగమనం జరగకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. షాద్‌నగర్ డివిజన్ పరిధిలో సుమారు 36 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు ప్రత్యేక బూత్‌లు, ట్రాన్సిట్ పాయింట్లు, మొబైల్ బృందాలు, పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర రద్దీ ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పోలియో బూత్‌లకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని, ఇప్పటికే సాధారణ టీకాలు తీసుకున్న చిన్నారులకు కూడా పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు.

ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీకాంత్, ఎంఈఓ మనోహర్, గ్రామ కార్యదర్శులు, ఐసీడీఎస్ సిబ్బంది, చించోడ్ వైద్యాధికారి డాక్టర్ శ్రావంతి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో వికలాంగుల బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్




నిర్మల్ జూన్ 25 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) భైంసా పట్టణంలో స్నేహా సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వికలాంగుల బడి బాట–2026" కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వికలాంగ పిల్లలకు విద్య, వైద్యం పునరావాస సేవలు అందించడం, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సహాయ పరికరాలు, విద్యా అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించి విద్యావంతులను చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హత కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు, మండల విద్యాధికారి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రత్యేక పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భవనగిరి రాజ్యాధికార సమరభేరికి తరలి రండి

### - రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్



మల్హర్, జూన్ 25 ప్రజాకలం ప్రతినిధి. జూలై 5న భువనగిరిలో తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరగనున్న "రాజ్యాధికార సమరభేరి" సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపునిచ్చారు. మల్హర్‌రావు మండలం గురువారం తాడిచర్ల గ్రామంలో పర్యటించిన ఆయన.. బీసీ సంఘాల నాయకులు విజయగిరి సమ్మయ్య, జక్కం రాజేందర్, ఆకుల నర్సింగంలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. ఈ సభకు మల్హర్‌రావు మండలం నుండి భారీగా తరలివస్తామని బీసీ సంఘాల నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ మేనం సంతోష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ, అపరిశుభ్ర పచ్చడి తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్ దాడి

### - ఒకరి అరెస్ట్, రూ. 2,25,000/- విలువైన నిల్వలు స్వాధీనం



జూన్ 25, ప్రజాకలం ప్రతినిధి, వరంగల్. ప్రజల ఆరోగ్యానికి తీవ్రహాని కలిగించే విధంగా, అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో అక్రమంగా పచ్చడి ముడిసరుకులు, ఆహార పదార్థాలను నిల్వ ఉంచి విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం శరవేగంగా స్పందించింది. వరంగల్ కాశీబుగ్గలోని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఒక నివాస గృహంపై టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో, కుళ్ళిపోయి, చూడటానికి అసహ్యంగా ఉన్న డ్రమ్ములలో నిల్వ ఉంచిన భారీ పచ్చడి ముడిసరుకులను అధికారులు గుర్తించారు. ప్రజల ఆరోగ్యం పూర్తిగా పాడవుతుందని తెలిసి కూడా, నిందితుడు వీటిని చిన్న చిన్న ప్యాకెట్లుగా ప్యాకింగ్ చేసి, మార్కెట్లోని చిన్న చిన్న దుకాణాలలో అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు విచారణలో తేలింది.

## యువత భవిష్యత్తుకు డ్రగ్స్ శాపంగా మారింది

### కొయ్యూరు ఎస్ఐ పర్శవేని మహేందర్ కుమార్ యాదవ్



మల్హర్, జూన్ 25 ప్రజాకలం ప్రతినిధి...నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులని, వారిని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారి దేశ ప్రగతికి పెద్ద శాపమని కొయ్యూరు ఎస్ఐ పి మహేందర్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఈరోజు ఉదయం విద్యార్థులతో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై పి. మహేందర్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, చట్టవ్యతిరేకమైన ఈ అలవాట్లకు యువత దూరంగా ఉండాలన్నారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసులతోనే సాధ్యం కాదని, ఇందులో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఎస్సై పి. మహేందర్ కుమార్ స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో స్నేహితురాలి కుమారుడి మృతి

### - 10వ తరగతి మిత్రులు రూ.18 వేల ఆర్థిక సాయం చేయూత



(వరంగల్ /పర్వతగిరి) జూన్ 25, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండలానికి చెందిన బుద్దే మమతకు కోలుకోలేని విపత్తు సంభవించింది. ఆమె కుమారుడు బుద్దే చరణ్ (16) నాలుగు రోజుల క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో దుర్మరణం చెందాడు. కొన్ని సంవత్సరాల క్రితమే మమత భర్త యుగేందర్ మరణించగా, ఇప్పుడు కొడుకు కూడా రోడ్డు ప్రమాదంలో అర్థాంతరంగా తనువు చాలించడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లికి, కొడుకు మరణం గుండెకోత మిగిల్చింది. విషయం తెలుసుకున్న మమత పాత క్లాస్‌మేట్స్ (స్నేహితులు) తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మమతకు వచ్చిన తీరని లోటును ఎవరూ తీర్చలేరని, కానీ ఈ కష్టసమయంలో ఆమెకు అండగా నిలవడం తమ వంతు బాధ్యతగా భావించారు. స్నేహితులంతా కలిసి రూ. 18,000 (పద్దెనిమిది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ నగదును స్నేహితులు మధుగాని శ్రీకాంత్, జిల్లా అనిల్, యాకన్న, సుమలత, జ్యోతి, కత్తుల శ్రీనివాస్ ల చేతుల మీదుగా మమతకు అందజేసి, ఆమెను పరామర్శించారు. సర్వస్వం కోల్పోయిన ఆ తల్లికి భగవంతుడు గుండెధైర్యాన్ని ప్రసాదించాలని, చరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని స్నేహితులు ఆకాంక్షించారు.

## ఏసీ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం



విజయవాడ : ఏపీ ప్రజలకు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీపికబురు చెప్పారు. ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల్ని పల్లె వెలుగు సర్వీసుల్లాగే గ్రామాలకు కూడా నడుపుతామన్నారు. ఈ ఏసీ బస్సుల్లో కూడా స్త్రీ శక్తి పథకం అమలు చేస్తారు. 2029 నాటికి మొత్తం 5,210 బస్సులు ఆర్టీసీలోకి తీసుకుంటామన్నారు.. 2031 నాటికి ఆర్టీసీలో పూర్తిగా విద్యుత్, సీఎన్‌జీ బస్సులే ఉంటాయన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం ఇప్పటి వరకు 73.62 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలతో సూపర్ సక్సెస్ అయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉచిత బస్సు ప్రయాణలకు సంబంధించి సబ్సిడీ కింద రోజుకు రూ. 8.50 కోట్లు చెల్లిస్తోందన్నారు. దివ్యాంగ శక్తి పథకానికి మంచి ఆదరణ వస్తోందని.. ఇప్పటి వరకు 38.22 లక్షల ప్రయాణాలు చేశారన్నారు. స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి పథకాల అమలు చేసిన తర్వాత బస్సుల అక్యుపెన్సీ 69 శాతం నుంచి 92 శాతానికి పెరిగిందన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను మంజూరైనట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో మొత్తం 8321 విద్యుత్ బస్సులను జీసీసీ (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్) విధానం ద్వారా దశలవారీగా ప్రవేశపడతామన్నారు. పీఎం ఈ-బస్ సేవ పథకం కింద 750 విద్యుత్ బస్సుల్ని11 నగరాల్లోని 12 డిపోలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ 750 బస్సులు ఆగస్టు నెల నుంచి దశల వారీగా అందుబాటులోకి వస్తాయన్నారు. కేంద్రం తిరుపతికి అదనంగా 300 ఈ-బస్సులను మంజూరు చేయగా.. టెండర్ల ప్రక్రియ మొదలైందన్నారు. కేంద్రానికి ఏపీ తరపున పూర్వోదయ పథకం కింద బస్సుల కేటాయింపు కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. ఆర్టీసీకి సంబంధించిన భూమిని, ఆర్టీసీ డిపోను ఎవరికీ అప్పగించే ఉద్దేశం లేదన్నారు. ఆర్టీసీ పరిధిలోనే ఉంటాయన్నారు మంత్రి. ఆర్టీసీలోకి తీసుకొచ్చే ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులు, కార్మిక సంఘాలు ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు రవాణాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు. జీసీసీ విధానంలో ఆర్టీసీ యాజమాన్య హక్కులు, డ్రైవర్ల నిర్వహణ, ఆదాయ నిర్వహణ, కార్యకలాపాల పర్యవేక్షణ ఆర్టీసీ ఆధీనంలోనే ఉంటాయన్నారు. ఆ ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి ప్రైవేటు భాగస్వామ్య సంస్థలకు బస్సుల నిర్వహణ, ఛార్జింగ్ పాయింట్ల మౌలిక సదుపాయాల నిర్వహణ మాత్రమే ఉంటుందన్నారు. ఈ విద్యుత్ బస్సులకు సంబంధించి ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లకు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తామన్నారు.. రాబోయే రోజుల్లో ఆర్టీసీనే ఈ సేవలను నిర్వహించేలా చేస్తామన్నారు. రాష్ట్రంలో రోడ్డు భద్రతపై నిఘా, బస్సు కదలికలపై మానిటరింగ్‌కు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి. రాష్ట్రంలో పాతవాహనాలకు గ్రీన్‌ట్యాక్స్ తగ్గించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఏపీలో నడిచే ట్రావెల్స్ బస్సుల్ని తగ్గిస్తామన్నారు. ఆ బస్సులు ఏపీకి వచ్చి రీరిజిస్ట్రేషన్ చేసుకుంటాయన్నారు. రాష్ట్రంలో తిరిగే 1,800 ఏఐటీపీ బస్సులు గంటకు 80 కి.మీ. వేగాన్ని మించి వెళ్లకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణపై అవగాహన సదస్సు

తిరుపతి : తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ అదనపు ఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో కారకంబాడి సమీపంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో షక్తి టీమ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించింది. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీలత మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సమస్యల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి ఘటనలు ఎదురైతే సహించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళల భద్రత కోసం రూపొందించిన షక్తి యాప్ ప్రాముఖ్యతను వివరిస్తూ, అత్యవసర సమయాల్లో పోలీస్ సహాయం మరియు షక్తి రక్షణ కోసం 112, మహిళల సహాయం కోసం 181 నంబర్లను సంప్రదించాలని కోరారు.?ప్రస్తుత డిజిటల్ యుగంలో లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ ఉద్యోగాల పేరిట జరుగుతున్న సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు పంచుకునేటప్పుడు నిర్లక్ష్యం వహించకూడదని, గుర్తు తెలియని లింకులు, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. గోవి. ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. యువత క్రమశిక్షణ, సామాజిక బాధ్యత అలవర్చుకోవాలని, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## కాక్రోచ్ పార్టీకి కోట్ల నిధులెలా వస్తున్నాయి




హైదరాబాద్ : పగలేమో నిరసనలు చేస్తున్నారు. రాత్రి ఏమో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ప్రతి ప్రాంతంలోనూ నిరసన చేపట్టే ముందు హంగామా చేస్తున్నారు. ఇండిపెండెంట్ ఉద్యమాలు అని చెబుతూనే.. లగ్జరీ లెవెల్ లో నిరసనలు చేపడుతున్నారు. వాస్తవానికి ఇదంతా ఎలా జరుగుతోంది.. ఈ ఖర్చు మొత్తం ఎవరి భరిస్తున్నారు.. అభిజిత్ ఒక పిలుపు ఇవ్వగానే ఒక వర్గానికి సంబంధించిన మేధావులు ఎందుకు వస్తున్నారు.. వారంతా ఏం చేస్తున్నారు.. దీనిని ఎవరు నడిపిస్తున్నారు.. ఇప్పుడు ఇవే ప్రశ్నలు కొంతమంది పాత్రికేయులకు కలిగాయి. వారు ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేస్తే దారుణమైన నిజాలు వెలుగు చూశాయి. అప్పట్లో రైతు చట్టాలను కేంద్రం తీసుకొచ్చినప్పుడు టూల్ కిట్ ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమానికి మనదేశంలో చాలామంది సపోర్ట్ చేశారు. అందులో కమ్యూనిస్టు పార్టీలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ఆకస్మాత్తుగా ఖలిస్తాన్ నినాదం పుట్టింది. ఆ తర్వాత ఢిల్లీలో ఎర్రకోట మీద జాతీయ జెండాకు బదులుగా వేర్పాటు వాదులు తమ జెండాను ఎగరవేశారు. దీంతో వారి ఎజెండా క్లియర్గా కనిపించింది. ఇప్పుడు కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో కూడా కొంతమంది పాత్రికేయులు లోతుగా దర్యాప్తు చేస్తే అసలు విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇదంతా కూడా కార్పొరేట్ టూల్ కిట్ మాదిరిగానే ఉంది.. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ వెబ్సైట్.. ఇతర సోషల్ మీడియా ఖాతాలు పనిచేయడం లేదు. ఆయనప్పటికీ వాటి సంబంధించిన డిజిటల్ వ్యవహారాలలో ఫుట్ ప్రింట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేసి కనిపిస్తున్నాయి.. పైగా నిరసనలు చేపడుతున్నప్పుడు దేశవ్యాప్తంగా నీట్ పరీక్షకు దరఖాస్తు చేసిన వారందరికీ సందేశాలు వెళుతున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ చేపడుతున్న నిరసనలో పాల్గొనాలని పిలుపులు వెళ్తున్నాయి. లక్షల మంది విద్యార్థులకు అలా సందేశాలు వెళ్లడం వెనక ఎగ్జామ్ జీట్ ఆప్స్ వాడుతున్నట్టు తెలుస్తోంది. డేటా హార్వెస్టింగ్ కూడా చేపడుతున్నట్టు సమాచారం. ఇదంతా అంతా సులువైన వ్యవహారం కాదు. దీని వెనక పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలు.. పేరుపొందిన హ్యాకర్లు పనిచేస్తూ ఉంటారు. బొద్దింకల ఉద్యమానికి వీరంతా ఎందుకు సపోర్ట్ చేస్తున్నట్టు.. ఎన్ని కోట్ల ఖర్చు ఎందుకు పెడుతున్నట్టు.. అదే ఆందోళన కలిగిస్తోంది. పైగా కాక్రోచ్ జనతా పార్టీకి అనుబంధంగా ఉన్న కొన్ని వెబ్సైట్లో సోలానా బిట్ కాయిన్ గేట్ వే లు కనిపిస్తున్నాయి. ఇవి మనీలాండరింగ్ వ్యవహారాలలో కీలకంగా ఉంటాయి. ఎందుకంటే వీటి ద్వారా సులభంగా నల్లధనాన్ని తెల్లగా మార్చవచ్చు. మనదేశంలో ప్రభుత్వ బ్యాంకుల సర్వర్లు ఒప్పుకోనప్పటికీ.. ఎప్పటికప్పుడు హ్యాకర్లు డొమైన్ లు మార్చుతున్నారు. ఇలా వందల కోట్ల డబ్బు ఖర్చు పెట్టడం.. తెర వెనుక కార్పొరేట్ వ్యక్తులు ఉండడం.. ఈ ఉద్యమంలో కొంతమందిని భాగస్వాములు చేయడం చూస్తుంటే దేశాన్ని అస్థిరపరిచే కుట్ర పన్నినట్టు తెలుస్తోంది..నీట్ పరీక్ష నిర్వహణ దారుణంగా ఉన్న విషయం తెలిసిందే. ఇందులో చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న విషయం కూడా తెలిసిందే. ఈ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టకూడదు. వారిపై చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, నీట్ లో లోపాలను సాకుగా చూపించి కొంతమంది కృత్రిమ ఉద్యమాలు సృష్టించి.. దేశంలో అస్థిరత సృష్టించే పనులు చేపడితే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు. ఎందుకంటే ఈ దేశం అందరిది. ఈ దేశంలో ఏవైనా దారుణాలు జరిగితే బాధపడేది కూడా అందరే.

## అక్రమంగా మట్టి తరలింపు

మెదక్ : సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో అనుమతుల పేరుతో అక్రమ మట్టి రవాణా, ఇటుక బట్టీల నిర్వహణపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ రంగం విస్తరించడంతో ఇటుకల డిమాండ్ పెరిగింది. దీంతో మండలంలోని పలు ప్రాంతాల్లో అనుమతిలేని ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. అయితే కొన్ని ఇటుక బట్టీలు నిబంధనలు పాటించకుండా నిర్వహించబడుతు న్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుకల తయారీ కోసం చెరువులు, కుంటలు, వ్యవసాయ భూముల నుంచి నల్లమట్టిని అక్రమంగా తవ్వి బట్టీలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో భూసారం తగ్గిపోవడంతో పాటు వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. బట్టీల నుంచి వెలువడే పొగ, ధూళి కారణంగా గాలి కాలుష్యం పెరిగి ప్రజలు శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల పేరుతో పంట పొలాలకు అవసరమని అనుమతులు పొందిన కొందరు వ్యక్తులు ఆ మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో కొందరు రాత్రింబవళ్లు చెరువుల నుంచి నల్లమట్టి తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. పర్యావరణ నిపుణులు కూడా ఇటుక బట్టీల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచిస్తున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై అధికారులు తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇటుక బట్టీలకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తప్పని సరిగా ఉండాలి. చెరువులు, కుంటలు, సొంత పట్టా భూముల్లో మట్టి తవ్వకాల కోసం ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులు తీసుకోవాలి.

రైతుల పేరుతో అనుమతులు పొంది ఇటుకబట్టీలకు మట్టి తరలించి నట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.

## అవనిగడ్డలో మంత్రి లోకేష్ పర్యటన

అవనిగడ్డ : మంత్రి నారా లోకేష్ అవనిగడ్డ నియోజకవర్గలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి లోకేష్కు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. కొక్కిలిగడ్డ నుంచి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి మంత్రి చేరుకున్నారు. ఆలయం వద్ద దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు వేద ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. ఆలయం సమీపంలో గ్రామస్తులు, భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. "బాగున్నారా" అంటూ ప్రజలతో కరచాలనం చేసారు. స్వామివారి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందించి మంత్రిని సత్కరించారు. అనంతరం మోపిదేవిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయ సమావేశంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్ తదితరులు దర్శనంలో పాల్గొన్నారు. మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో రూ. 1.40 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో ముచ్చటించి విద్యా సదుపాయాలపై ఆరా తీసారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పర్యటన మొత్తం సందర్భంగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో మమేకమై మంత్రి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## విద్యుత్ షాక్ తో లైన్‌మెన్ మృతి

జనగామ : జనగామ మండలం చీటకోడూర్ గ్రామంలో విషాదం నెలకొంది. విద్యుత్ షాక్తో లైన్మన్ రాధమల్ల కరుణాకర్ రెడ్డి మృతి చెందాడు. ట్రాన్స్ఫార్మర్ వద్ద లైన్ తనిఖీ చేస్తుండగా ప్రమాదం జరిగింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సమస్య పరిశీలనకు లైన్మన్ వెళ్లాడు. స్తంభం ఎక్కిన సమయంలో కరెంట్ షాక్కు గురైయాడు. ప్రమాదవశాత్తు స్తంభం పై నుంచి కిందపడి మృతి చెందాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన యువకుడి ఆత్మహత్య

పార్వతీపురం మన్యం : గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తవలస గ్రామంలో గిరిజన యువకుడు మృతి చెందాడు. గ్రామానికి సమీపంలో జీడితోటలో కొండగొర్రి శివ చెట్టుకు ఉరివేసుకున్నాడు. గమనించిన గ్రామస్తులు శివను కురుపాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కోతుల దాడిలో మహిళకు గాయాలు

హైదరాబాద్ : హైదరాబాద్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. విద్యానగర్లో నివాస ప్రాంతాల్లోకి చొరబడిన కోతుల గుంపు బీభత్సాన్ని సృష్టించాయి. ఈ కోతుల గుంపు స్థానికుల్లో భయాందోళనలు సృష్టిస్తోంది. తాజాగా మహిళపై ఒక్కసారిగా కోతుల గుంపు దాడి చేసింది. దాడిలో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన మహిళను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. తరచూ కాలనీల్లో సంచరిస్తున్న కోతుల గుంపులతో పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయాందోళనలో వున్నారని స్థానికులు అంటున్నారు. కోతుల దాడులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల డిమాండ్. జీహెచ్ఎంసీ, అటవీ శాఖ అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేసారు. కోతులను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేసారు. నివాస ప్రాంతాల్లో భద్రతా చర్యలు పెంచాలని ప్రజల విజ్ఞప్తి చేసారు. కోతుల బెడదపై అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రైతన్న మీకోసం వారోత్సవ నిర్వహించిన ఏవో ఉషారాణి

దేవనకొండ : మండల కేంద్రంలో రైతన్న మీకోసం వారోత్సవ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బి ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతన్న మీకోసం – ఇంటింటి వారోత్సవాలు" మరియు "గ్రామ రైతు వేడుకలు" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోంది. సాగు పద్ధతులు, విత్తన రకాలు, మరియు తెగుళ్ల నివారణపై రైతులకు ఉన్న సకల సందేహాలను నివృత్తి చేసి తగిన సాగు సలహాలను ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మరియు ఇతర సంక్షేమ పథకాల గురించిన పూర్తి సమాచారాన్ని, అర్హతలను రైతులకు క్లుప్తంగా వివరించారు. పంటలపై ఎల్ నీనో ప్రభావం గురించి వివరించి వర్షపాతం సాధారణంగా తగ్గే అవకాశం ఉంది వర్షాభావ పరిస్థితి లపై మరియు పశువర్ధక రంగంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని కాబట్టి నీటి వినియోగం తక్కువ అయినటువంటి చిరుధాన్యపు పంటలు వేసుకోవాలని సూచించారు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతుకు కావలసిన యూరియా డిఏపి ఎరువులను మరియు పంటకు శాస్త్ర సాంకేతికత అందించే యాప్ ను ప్రతి రైతు వినియోగించుకోవాలని తెలియజేశారు.

## పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పురోగతిలో విశిష్ట ఫలితాలు సాధించిన పుత్తూరు, శ్రీకాళహస్తి రవాణాశాఖ కార్యాలయాలు

తిరుపతి : ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన మరియు జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడంలో తిరుపతి జిల్లా రవాణాశాఖ కార్యాలయాలు విశిష్ట ఫలితాలను సాధిస్తున్నాయని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ప్రభుత్వ సేవలపై ప్రజల అభిప్రాయాలను అంచనా వేయుటకు నిర్వహించబడుతున్న ఐవిఆర్ఎస్ (ఇంటరక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం) ఫీడ్‌బ్యాక్ వ్యవస్థలో, మోటారు వాహన తనిఖీ అధికారి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం గత రెండు నెలలుగా వరుసగా 100 శాతం పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (పి 3) నమోదు చేసి రాష్ట్రంలో వరుసగా రెండు సార్లు ప్రథమ స్థానం పొందడం విశేషమని అదేవిధంగా, మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర నాయుడి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం 96 శాతం పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ నమోదు చేసి రాష్ట్రంలో ద్వితీయ స్థానం పొందడం కూడా ప్రశంసనీయమని తెలిపారు. ఈ ఫలితాలు సంబంధిత మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతకు, వారి అంకితభావానికి, క్రమశిక్షణకు మరియు సేవా దృక్పథానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సత్వర, పారదర్శక మరియు మర్యాదపూర్వక సేవలు అందించడంతో పాటు, సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం వల్లనే ఈ స్థాయి ప్రజాదరణ లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ మరియు శ్రీకాళహస్తిమోటార్ వాహనాల తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మరియు సిబ్బందిని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మెమెంటో బహుకరించి సత్కరించారు ఇదే సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వారి సూచనల మేర "ప్రజల సంతృప్తి మరియు విశ్వాసమే ప్రభుత్వ సేవల విజయానికి నిజమైన కొలమానం అని మరియు ప్రజా సేవలో నిబద్ధత, పారదర్శకత మరియు జవాబుదారీతనంతో వ్యవహరించడం ద్వారా ప్రజల ఆదరణను మరింత పెంపొందించుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు.

భోపాల్ ఎఫెక్ట్...

# ప్రక్షాళనకు సిద్ధమైన ఏఐసీసీ

హైదరాబాద్ : మధ్యప్రదేశ్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ అనూహ్యంగా తిరస్కరణకు గురికావడం.. ఇప్పుడు జాతీయ రాజకీయాలతో పాటు తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్ కోర్టులో ఉన్న ఒక పాత కేసుకు సంబంధించిన సమాచారాన్ని నామినేషన్ అఫిడవిట్‌లో దాచారనే నెపంతో ఆమె ఫామ్‌ను తిరస్కరించడం, దీనిపై సుప్రీంకోర్టు కూడా జోక్యానికి నిరాకరించడం కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద షాక్. అయితే, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఈ పొలిటికల్ డ్రామా వెనుక.. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన కొందరు కోవర్టుల హస్తం ఉందనే సమాచారం వెలుగులోకి రావడం ఇప్పుడు రాహుల్ గాంధీ ఆగ్రహానికి కారణమైంది.రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత నమ్మకస్తురాలైన మీనాక్షి నటరాజన్‌ను మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ హైకమాండ్ భావించింది. అయితే, ఆమె నామినేషన్‌పై బీజేపీ అభ్యర్థి మహేష్ కేవట్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. తెలంగాణలోని హైదరాబాద్ కోర్టులో ఉన్న ఒక ప్రైవేట్ కంప్లైంట్ వివరాలను అఫిడవిట్‌లో దాచారని రిటర్నింగ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జూన్ 9న ఆమె నామినేషన్ తిరస్కరణకు గురైంది. అయితే, అసలు మధ్యప్రదేశ్‌లో ఉన్న బీజేపీ నేతలకు.. తెలంగాణ కోర్టులో మీనాక్షి నటరాజన్‌పై ఆమె ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా ఉన్న కాలానికి సంబంధించి ఉన్న కేసు వివరాలు, నోటీసుల కాపీలు ఎలా దొరికాయనే దానిపై దర్యాప్తు చేయగా షాకింగ్ విషయాలు బయటపడ్డాయి.ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీజేపీ సీనియర్ మంత్రి కైలాష్ విజయవర్గీయ సైతం కాంగ్రెస్‌లోని అంతర్గత విభేదాల వల్లే తెలంగాణ నుండి సమాచారం లీక్ అయింది అని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ అనుమానాలకు బలమిచ్చింది. మీనాక్షి నటరాజన్ తెలంగాణ ఇన్‌చార్జ్‌గా వచ్చిన తర్వాత పార్టీలోని కొందరు సీనియర్ల ఏకపక్ష నిర్ణయాలకు, గ్రూపు రాజకీయాలకు అడ్డుకట్ట వేశారు. ఈ క్రమంలో ఆమెపై కక్ష పెంచుకున్న తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన ఒక గ్రూపు.. ఆమెను రాజ్యసభకు వెళ్లకుండా దెబ్బతీయడానికి, హైదరాబాద్ కోర్టు డాక్యుమెంట్లను నేరుగా మధ్యప్రదేశ్ బీజేపీ నేతలకు చేరవేసి కోవర్టు రాజకీయం నడిపినట్లు ఏఐసీసీ వర్గాలు గుర్తించాయి.ఈ ద్రోహంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో.. ఏఐసీసీ తక్షణమే ఒక అంతర్గత విచారణ కమిటీని నియమించింది. సోషల్ మీడియా, అంతర్గత నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం.. ఈ కమిటీ ప్రాథమిక విచారణను పూర్తి చేసింది. తెలంగాణకు చెందిన ఒక కీలకమైన ఫస్ట్-టైమ్ ఎమ్మెల్యే ఈ డాక్యుమెంట్ల లీకేజీలో ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు కమిటీ నిర్ధారించినట్లు సమాచారం. పార్టీలో ఉంటూ ప్రత్యర్థి పార్టీకి సమాచారం అందించి, ఏకంగా ఏఐసీసీ ఇన్‌చార్జ్ నామినేషన్‌నే కొంపముంచిన సదరు ఎమ్మెల్యే వ్యవహారంపై హైకమాండ్ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది.మీనాక్షి నటరాజన్ ఇష్యూలో సదరు ఫస్ట్-టైమ్ ఎమ్మెల్యేతో పాటు.. ఆయన వెనుక ఉండి నడిపించిన ఒక సీనియర్ నేతపై కూడా అధిష్ఠానం నజర్ పెట్టింది. ఈ కుట్ర వల్ల కాంగ్రెస్ ఒక విలువైన రాజ్యసభ స్థానాన్ని చేజేతులా కోల్పోవాల్సి వచ్చింది. దీనికి బాధ్యుడిగా తేలిన ఆ ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయడమా లేక షోకాజ్ నోటీసులు ఇచ్చి పక్కన పెట్టడమా అనే దానిపై కసరత్తు జరుగుతోంది.

కేవలం ఆ ఒక్క ఎమ్మెల్యే మాత్రమే కాకుండా, తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో విమర్శలు ఎదుర్కొంటున్న మరికొందరు నేతలను కూడా పదవుల నుండి తొలగించే అవకాశం ఉందని, త్వరలోనే తెలంగాణ కాంగ్రెస్‌లో భారీ ప్రక్షాళన ఖాయమని పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం సాగుతోంది. ఇలాంటి కోవర్టు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని రాహుల్ గాంధీ గట్టిగా భావిస్తున్నారు. పార్టీ లైన్ దాటిన వారు ఎంతటి వారైనా సరే.. సహించేది లేదనే బలమైన సంకేతాన్ని ఇవ్వడమే రాహుల్ గాంధీ ముఖ్య ఉద్దేశం. తెలంగాణలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, అంతర్గత కుమ్ములాటలు జాతీయ స్థాయిలో పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆయన అసంతృప్తితో ఉన్నారు. మీనాక్షి నటరాజన్ వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతకు జరిగిన ఈ అన్యాయంపై కఠినంగా వ్యవహరించకపోతే క్యాడర్‌లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని, అందుకే ఈసారి ప్రక్షాళన సమూలంగా, కఠినంగా ఉండబోతోందని భావిస్తున్నారు.

# షాద్‌నగర్ నియోజకవర్గానికి 27 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు

**ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5.40 కోట్లతో నిర్మాణాలకు పరిపాలన అనుమతి**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి**

**ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున వ్యయం 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ పనులు ప్రారంభం**

**రూ.2కోట్లతో సీసీ రోడ్ల మంజూరు సర్పంచులు బాధ్యతాయుతంగా పనులు చేపట్టండి**

**షాద్‌నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ స్పష్టీకరణ**

రంగారెడ్డి : షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో 27 కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పరిపాలన అనుమతి మంజూరు చేశారనీ షాద్‌నగర్‌ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" వెల్లడించారు.ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద ఈ పనులు చేపట్టనున్నట్టు ఆయన వెల్లడించారు.జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ సమర్పించిన సాధ్యాసాధ్యాల నివేదిక, అంచనా వ్యయాల ఆధారంగా మొత్తం రూ.5.40 కోట్ల వ్యయంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఈ నిర్మాణాలు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ చేశారనీ ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వార్షిక మాస్టర్ సర్క్యులర్ 2024-25 ప్రకారం అనుమతించదగిన పనిగా పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధుల మేరకు దశలవారీగా పనులు చేపట్టనున్నారు. మొదటి విడతలో చౌదర్‌గూడ మండలంలోని చౌదర్‌గూడ, పెద్దాపూర్ గ్రామాలు, ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి తలా రూ.20 లక్షల చొప్పున అంచనా వ్యయాన్ని ఆమోదించారు.ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ పరిపాలన మరింత బలోపేతం కానుందని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి పరిపాలన అంశాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామపంచాయతీల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.

**మంజూరైన గ్రామ పంచాయతీలు...**ఫరూక్ నగర్ మండలంలో దొంతికుంట తండా, కిరాయి గుట్ట తండా, ముందూరి రాయి, నేరెళ్ల చెరువు, పీర్లగూడ, పులి చెర్లకుంట, రామేశ్వరం, రంగంపల్లి, శేరిగూడ, వెంకన్నగూడ తాండ, అయ్యవారిపల్లి, చౌదర్‌గూడ మండలంలో చౌదర్‌గూడ, పీర్జాపూర్, కేశంపేట్ మండలంఅల్వాల్, దత్తాయిపల్లికేశంపేట్, సంతాపూర్‌తుర్పుగడ్డ, దేవునిగూడకొందుర్గు మండలంలో చెర్కుపల్లి, ముట్పూర్,అయోధ్యపూర్ (టి), శ్రీరంగాపూర్, తంగెళ్లపల్లి,కొత్తూరు మండలంలో కోడిచెర్ల తండా, వైఎం తండానందిగామ మండలంతాళ్ళ గూడ ఈ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా సేవలు మరింత మెరుగుపడటంతో పాటు, ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయనీ, స్థానిక సంస్థల బలోపేతానికి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఈ భవనాలు దోహదపడనున్నాయని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మరో రెండు కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్ల పనులు త్వరలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు నిధుల వినియోగం భవనాల నిర్మాణం తదితరు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా మసులుకోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు.

# అదిలాబాద్ ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్

అదిలాబాద్ : వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా సరికొత్త పుంతలు తొక్కబోతోంది. జిల్లా అభివృద్ధికి గేట్‌వేగా మారనున్న అదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయాయని, త్వరలోనే దీనికి శంకుస్థాపన జరగనుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారికంగా ప్రకటించారు. ఢిల్లీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారుల మధ్య జరిగిన ముఖాముఖి భేటీలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై అత్యంత కీలకమైన అవగాహన కుదిరిందని, దీంతో జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం కాబోతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై ఉన్న అన్ని అనుమానాలకు ఈ ఢిల్లీ సమావేశం తెరదించిందని ఎమ్మెల్యే వివరించారు. ఎయిర్‌పోర్ట్ కోసం ఇప్పటికే గుర్తించిన 1,880 ఎకరాలకు అదనంగా, రన్‌వే విస్తరణ , భద్రతా ప్రమాణాల దృష్ట్యా మరో 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించనుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కు తక్షణమే 80 ఎకరాలు కేటాయించి, అక్కడ ఆధునిక టెర్మినల్ భవనం, విమాన రాకపోకలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయడానికి ఒప్పందం కుదిరింది. భూసేకరణ నిధుల విషయమై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి సానుకూలత వ్యక్తం చేశారని పాయల్ శంకర్ స్పష్టం చేశారు.విమానాశ్రయ పరిధిలోని హైటెన్షన్ విద్యుత్ లైన్ల మార్పిడి కోసం రూ.340 కోట్లు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రూ.600 కోట్ల వ్యయానికి రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా కేవలం ప్రయాణికుల రాకపోకలే కాకుండా, భారీ స్థాయిలో కార్గో సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీనివల్ల ఆదిలాబాద్ జిల్లాలో ఉత్పత్తయ్యే వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులను దేశ విదేశాలకు నేరుగా ఎగుమతి చేసే సువర్ణావకాశం లభిస్తుందన్నారు. అంతేకాకుండా, విమానాల నైట్ హాల్టింగ్, రిపేర్ల కోసం ప్రత్యేక హ్యాంగర్లు ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందన్నారు. భూసేకరణ ముగిసిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర



మోదీ, సీఎం రేవంత్ రెడ్డిల చేతుల మీదుగా శంకుస్థాపన చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు.ఎయిర్‌పోర్ట్‌తో పాటు జిల్లా యువతకు మరో భారీ తీపి కబురును ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఆదిలాబాద్ రూరల్ మండల పరిధిలోని రామాయి?రాంపూర్ గ్రామాల మధ్య ప్రతిపాదిత 'రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ' నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల అనుమతులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే దీనికి కూడా శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. రాబోయే ఒకటి నుంచి రెండేళ్ల వ్యవధిలోనే ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తి చేసి, సిమెంట్ ఉత్పత్తిని ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ భారీ పరిశ్రమ ద్వారా స్థానికంగా ఉండే సుమారు 2,000 మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా , పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.జిల్లాలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికేలా అదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సున్నపురాయి నిల్వలను టెండర్ల ద్వారా మరికొన్ని సిమెంట్ పరిశ్రమలకు కేటాయించే అంశంపై కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక చర్చలు జరుపుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు.

# రాయదుర్గం భూములపై వెనక్కి తగ్గిన ఎస్‌బీఐ

హైదరాబాద్ : గత కొన్ని రోజులుగా తెలంగాణ ప్రభుత్వం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మధ్య చర్చనీయాంశంగా మారిన రాయదుర్గం భూవివాదం పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇరు వర్గాల మధ్య జరిగిన వరుస చర్చల తర్వాత ఉద్రిక్తతలు తగ్గినట్లు సమాచారం. తాజాగా ఎస్‌బీఐ తీసుకున్న నిర్ణయాలతో ఈ వ్యవహారం త్వరలోనే ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎస్‌బీఐ సానుకూలంగా స్పందించింది. ఈ భూముల వ్యవహారానికి సంబంధించి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకోవడానికి బ్యాంక్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో వివాదాస్పద భూమికి బదులుగా ప్రభుత్వం సూచించిన 2.5 ఎకరాల ప్రత్యామ్నాయ స్థలాన్ని స్వీకరించేందుకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) అధికారులు, ఎస్‌బీఐ ప్రతినిధుల మధ్య మరోసారి సమావేశం జరగనుంది. ఈ భేటీలో మిగిలిన అంశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. చర్చలు సానుకూలంగా ముగిస్తే భూ వివాదానికి పూర్తిస్థాయిలో తెరపడే అవకాశం ఉంది.ఇక ఈ వివాదం కారణంగా ఎస్‌బీఐపై తెలంగాణ ప్రభుత్వం గతంలో కఠిన వైఖరి అవలంబించింది. ప్రభుత్వ శాఖలకు చెందిన పలు లావాదేవీల విషయంలో పరిమితులు విధిస్తూ అంతర్గతంగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ వ్యవహారం రాజకీయ, ఆర్థిక వర్గాల్లో కూడా చర్చకు దారితీసింది. అయితే ఇప్పుడు పరిస్థితి మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎస్‌బీఐ వైఖరిలో మార్పు రావడంతో ప్రభుత్వం కూడా సానుకూలంగాస్పందించినట్లుతెలుస్తోంది. బ్యాంక్‌తో కొనసాగుతున్న ప్రభుత్వ లావాదేవీలను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ప్రభుత్వ గ్రాంట్ల నిర్వహణతో పాటు ఎస్‌బీఐకి ఉన్న లీడ్ బ్యాంక్ హోదాను కూడా కొనసాగించే అవకాశాలు ఉన్నాయి.హైకోర్టులో తదుపరి విచారణ పూర్తయిన తర్వాత ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అప్పటివరకు ఇరు పక్షాలు చర్చల ప్రక్రియను కొనసాగించే అవకాశముంది.

# బరి తెగిస్తున్న మైనింగ్ మాఫియా

కరీంనగర్ : తెలంగాణలో మైనింగ్, రవాణా మాఫియా ఏ స్థాయికి తెగబడిందో అద్దం పట్టేలా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యంత దారుణమైన ఘోరం చోటుచేసుకుంది. జిల్లా రవాణా అధికారి ఎం. వెంకన్న సోమవారం తెల్లవారుజామున చేల్పూర్ పరిసరాల్లో విధి నిర్వహణలో ఉండగా, బొగ్గు లోడ్‌తో వేగంగా దూసుకొచ్చిన ఒక లారీ ఆయనపై నుంచి దూసుకెళ్లింది. ఆర్‌టీఓ ఆఫీస్ సమీపంలో అక్రమ రవాణా, ఓవర్‌లోడింగ్ తనిఖీలు చేస్తున్న క్రమంలోనే ఈ ప్రమాదం జరగడం, ఘటనా స్థలంలోనే ఆయన ప్రాణాలు కోల్పోవడం రవాణా శాఖతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అందర్నీ షాక్‌కు గురి చేసింది. అయితే, ఇది కేవలం యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదమా? లేక కావాలనే జరిపిన హత్యా అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటన వెనుక బొగ్గు అక్రమ రవాణా మాఫియా హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. భూపాలపల్లి ప్రాంతంలో ఓవర్‌లోడింగ్ లారీలపై గత కొంతకాలంగా రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. డీటీఓ వెంకన్న లారీలను ఆపేందుకు ప్రయత్నించినప్పుడు, డ్రైవర్ లారీని ఆపకుండా నేరుగా ఆయనపైకే పోనిచ్చాడని ప్రత్యక్ష సాక్షుల సమాచారం. సాధారణంగా అధికారులు తనిఖీలు చేస్తున్నప్పుడు వాహనాలను నెమ్మదించాల్సింది పోయి, ఏకంగా ఒక జిల్లా స్థాయి అధికారిని తొక్కుకుంటూ వెళ్లడం వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే అనుమానాలకు బలం చేకూరుస్తోంది. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి తమ దందా సాగించుకోవాలనే ప్లాన్‌లో భాగమేనా అనే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘోర ఉదంతాన్ని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని రవాణా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్‌ను ప్రత్యేక విచారణ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమాదం జరిగిన తీరు, లారీ ఎక్కడి నుంచి వస్తోంది, ఎవరికి చెందింది, డ్రైవర్ వెనుక ఎవరైనా ఉన్నారా? అనే పూర్తి వివరాలపై ఆయన క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.రహదారులపై అర్ధరాత్రి, తెల్లవారుజామున తనిఖీలు నిర్వహించే ఫీల్డ్ అధికారుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందనే ఆవేదన సిబ్బందిలో వ్యక్తమవుతోంది. విచారణ అధికారి ఇచ్చే నివేదిక ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ పనుల్లో ఉండే అధికారుల రక్షణ కోసం ప్రభుత్వం సరికొత్త భద్రతా ప్రోటోకాల్స్‌ను తీసుకురానుంది. రాత్రి వేళల్లో తనిఖీలు చేసేటప్పుడు ఎలాంటి రక్షణ పరికరాలు వాడాలి, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, పోలీసు బందోబస్తు ఎలా ఉండాలనే అంశాలపై ఒకప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను ఖరారు చేయనున్నారు. నిజాయితీగా పనిచేసే ఒక ఉన్నతాధికారి విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోవడం వ్యవస్థను ఆలోచింపజేస్తోంది. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తేనే అసలు నిజాలు బయటకు రానున్నాయి. మైనింగ్, రవాణా మాఫియాల అండ చూసుకు నే డ్రైవర్ ఈ సాహసానికి ఒడిగట్టాడా అనేది తేలాల్సి ఉంది.

# ఏపీలో సువర్ణ అధ్యాయం

కర్నూలు : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో సరికొత్త సువర్ణ అధ్యాయం మొదలైందని, రాయలసీమ ప్రాంతం త్వరలోనే రతనాలసీమ గా మారబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరిలో దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ స్వర్ణగిరి గోల్డ్ మైన్స్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఆయన బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. గతంలో జొన్నగిరిని స్వర్ణగిరి గా పిలిచేవారని, ఇప్పుడు ఇక్కడ వాణిజ్యపరంగా బంగారం ఉత్పత్తి కాబోతుండటం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో దేశమంతా ఈ ప్రాంతం గురించే మాట్లాడుకుంటుందని, జొన్నగిరి బంగారం ఇక్కడి ప్రజల జీవితాలను మార్చేస్తుందని స్పష్టం చేశారుదేశంలో చమురు తర్వాత అత్యధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసి దిగుమతి చేసుకునేది బంగారమేనని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒకప్పుడు దేశంలో కేజీఎఫ్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ ఎలాగో.. ఇప్పుడు 'జేజీఎఫ్' జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అలా మారబోతోందని ఆయన అభివర్ణించారు. రాయలసీమలో సిరులు పండించేందుకు కూటమి ప్రభుత్వం శరవేగంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ మైనింగ్ ప్రాజెక్ట్ ద్వారా ప్రస్తుతం ఏడాదికి 400 కిలోల సామర్థ్యంతో బంగారం ఉత్పత్తి ప్రారంభం కానుందని, భవిష్యత్తులో దీనిని 1000 కిలోలకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అలాగే త్వరలో ప్రారంభించబోయే రెండో యూనిట్‌తో కలిపి మొత్తం 50 టన్నుల బంగారు నిల్వలను వెలికితీసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. ఈ బంగారు గనుల ప్రాజెక్ట్ కేవలం నిధులకే కాకుండా స్థానిక యువతకు పెద్దపీట వేస్తూ ఉపాధి కల్పనకు సరికొత్త మార్గాలను తెరిచిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ గోల్డ్ మైన్స్ ప్లాంట్‌లో ఇప్పటికే 800 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభించాయని, త్వరలోనే మరో 1500 మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి దొరకనుందని చంద్రబాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ స్వర్ణగిరి ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో విస్తరించిన తర్వాత ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5 వేల మందికి పైగా స్థానికులకు జీవనోపాధి లభిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. దీని ద్వారా రాయలసీమ యువతకు వలసలు పోయే అవసరం లేకుండా సొంత ఊరిలోనే మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. ఇదే వేదికపై నుంచి ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. అబద్ధాలు చెప్పడంలో ఆ పార్టీ నాయకుడు ప్రపంచంలోనే దిట్ట అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్, గొడ్డలి సంస్కృతిని పెంచి పోషించిన ఆ 'గొడ్డలి పార్టీ' నాయకులు.. ఇటీవల జరిగిన సాయికృష్ణ ఘటనపై కూడా నీచమైన కుల రాజకీయం చేస్తూ లబ్ధి పొందాలని చూశారని మండిపడ్డారు. ఆ కేసులో నిందితుడైన సీఐ కాపు కులస్థుడే, బాధితుడు కూడా కాపు కులస్థుడే అయినప్పటికీ.. దానికి రాజకీయ రంగు పులిమి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై ఇష్టానుసారంగా నోరు పారేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "రప్పా రప్పా రాజకీయం తప్ప ఆ గొడ్డలి పార్టీ రాష్ట్రానికి చేసిందేమీ లేదు. మళ్లీ వచ్చి గొడ్డలితో రప్పా రప్పా ఆడిస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు.. ఖబడ్దార్ జాగ్రత్త!" అని చంద్రబాబు హెచ్చరించారు.

తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిని కల్తీ చేసి మహా పాపానికి ఒడిగట్టిన గొడ్డలి పార్టీ నాయకుడు, ఇప్పుడు తప్పులు కప్పిపుచ్చుకోవడానికి దొంగ నాటకాలు ఆడుతూ దేవాలయాల చుట్టూ తిరుగుతున్నాడని చంద్రబాబు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాత్రింబవళ్లు కుట్రలు పన్నుతూ.. రాష్ట్రాన్ని కులం, మతం, ప్రాంతం , వర్గాల వారీగా విడదీయాలని నిత్యం విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని, అనాలోచితంగా నోరు పారేసుకుంటే చట్టబద్ధంగా వారి నోళ్లు మూయించే పూర్తి శక్తి ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ఉందని చంద్రబాబు గట్టి హెచ్చరికలు జారీ చేశారు

# ముంబైని ముంచెత్తిన కుండపోత వర్షం

ముంబై : ఆలస్యంగానైనా ముంబైను పలకరించిన రుతుపవనాలు తొలిరోజే నగరాన్ని అతలాకుతలం చేశాయి. రాత్రంతా కురిసిన కుండపోత వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీనికితోడు, ముంబైలో రుతుపవనాల కోసం తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని, నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని మేయర్ రితూ తావడే ప్రకటించిన కొద్దిసేపటికే, అది కూడా ఆమె కళ్లెదుటే ఒక కార్మికుడు మ్యాన్‌హోల్‌లో పడిపోవడం పాలనాయంత్రాంగం వైఫల్యాన్ని ఎత్తిచూపింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, పౌర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి అతడిని సురక్షితంగా బయటకు తీయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారుఈ ఘటనకు కొద్ది నిమిషాల ముందు గాంధీ మార్కెట్ వద్ద మేయర్ రితూ తావడే మాట్లాడుతూ.. నగరంలో పంపులన్నీ పనిచేస్తున్నాయని, రోడ్లు శుభ్రంగా ఉన్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నాలాల శుభ్రపరిచే పనులు దాదాపు పూర్తయ్యాయని, విమర్శలు చేస్తున్న వారు ఈ రోజు ఇళ్లలో కూర్చున్నారని ఆమె వ్యాఖ్యానించారు. అయితే, ఆమె ప్రకటనకు భిన్నంగా వాస్తవ పరిస్థితి కనిపించింది.సాధారణంగా జూన్ 10న ప్రవేశించాల్సిన రుతుపవనాలు ఈసారి 13 రోజులు ఆలస్యంగా ముంబైకి చేరాయి. రాత్రిపూట కురిసిన భారీ వర్షానికి నగరం గడిచిన 24 గంటల్లో సగటున 195 మిల్లీమీటర్ల వర్షపాతాన్ని నమోదు చేసింది.

పశ్చిమ శివారు ప్రాంతాల్లో 208 మి.మీ., తూర్పు శివారు ప్రాంతాల్లో 167 మి.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో అంధేరి సబ్‌వే, హింద్‌మాతా, కింగ్స్ సర్కిల్ వంటి ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. ఉదయం వేళ ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.భారీ వర్షాల కారణం గా సబర్బన్ రైలు సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. రైళ్లు ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు.

# పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేసిన వైసీపీ కాపు మిషన్



కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన మలుపు తిరుగుతున్నాయి. గత ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వ్యూహాలపై తీవ్రంగా మేధోమథనం చేస్తోంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు, పాలనాపరమైన లోపాలపై పోరాటం కంటే.. వైసీపీ నాయకత్వం ప్రస్తుతం సామాజిక సమీకరణాల పునర్నిర్మాణంపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో తాము ఘోర పరాజయం పాలుకావడానికి, కూటమి చారిత్రాత్మక విజయం సాధించడానికి ప్రధాన కారణం.. కాపు సామాజికవర్గం ఒకేతాటిపైకి రావడమేనని వైసీపీ గట్టిగా నమ్ముతోంది. ఈ మార్పునకు సూత్రధారి పవన్ కల్యాణ్ అని డిసైడ్ అయిన జగన్ .. ఇప్పుడు పవన్ నుంచి కాపులను దూరం చేసే ఒక వ్యూహాత్మక మిషన్ ను తెరపైకి తెచ్చారు. పవన్ కల్యాణ్ ఎప్పటికీ తమ వైపు వచ్చే అవకాశం లేదని తేలిపోవడంతో.. ఆయనకున్న ప్రధాన ఓటు బ్యాంకు పునాదులను కదిలించడమే లక్ష్యంగా వైసీపీ ఒక సరికొత్త పొలిటికల్ గేమ్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా వైసీపీలోని కీలక కాపు నాయకులను రంగంలోకి దించారు. పవన్ కల్యాణ్ కేవలం చంద్రబాబు ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని, కాపు సామాజికవర్గానికి దక్కాల్సిన డిప్యూటీ సీఎం లేదా పవర్‌ను త్యాగం చేశారని ప్రచారం చేయడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశం. పవన్ పై కాపు యువతలో, ఆ సామాజికవర్గ పెద్దల్లో నమ్మకం తగ్గించడం ద్వారా వారిని జనసేన నుండి దూరం చేయవచ్చనేది వైసీపీ ఆలోచన.అయితే, ఇక్కడే వైసీపీ ఒక పెద్ద పొలిటికల్ లాజిక్‌ను మిస్ అవుతోంది. కాపు సామాజికవర్గం పవన్ కల్యాణ్ వైపు భారీగా నిలిచిన మాట వాస్తవమే అయినప్పటికీ.. పవన్ వెంట కేవలం ఒకే ఒక్క సామాజికవర్గం లేదు. ముఖ్యంగా ఏపీలోని యువత , కులాలకు అతీతంగా ఉన్న న్యూట్రల్ ఓటర్లు, మహిళల్లో పవన్ కల్యాణ్‌కు ఒక విలక్షణమైన క్రేజ్ ఉంది. కూటమి ప్రభుత్వంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, క్షేత్రస్థాయి పర్యటనలు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయి. కాబట్టి పవన్‌ను కేవలం 'ఒక్క కులానికే' పరిమితం చేయాలని చూసే వ్యూహం క్షేత్రస్థాయిలో ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నే.వైసీపీ కాపు నేతలు చేసే విమర్శల వల్ల కాపు సామాజికవర్గంలో ఎంతమంది పవన్‌ను అనుమానిస్తారో చెప్పడం కష్టం. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కాపు సామాజికవర్గానికి మంచి ప్రాధాన్యత దక్కింది. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా అత్యంత కీలకమైన శాఖలను నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలో వైసీపీ చేసే చంద్రబాబు చేతిలో కీలుబొమ్మ అనే విమర్శలు.. కాపు ఓటర్లలో సానుభూతిని పెంచి, పవన్‌కు మరింత దగ్గరయ్యేలా చేసే ప్రమాదం కూడా ఉంది.ఇక్కడ అసలైన ప్రశ్న ఏమిటంటే.. ఒకవేళ వైసీపీ వ్యూహం ఫలించి, జనసేన లేదా కాపుల్లో పవన్ పై నమ్మకం కాస్త తగ్గితే.. జగన్ నేరుగా గెలిచేస్తారా? అంటే రాజకీయ విశ్లేషకులు కాదనే సమాధానం చెబుతున్నారు. ఎందుకంటే ఏపీలో యాంటీ-వైసీపీ సెంటిమెంట్ కేవలం కాపులకే పరిమితం కాలేదు. బీసీలు, ఎస్సీలలోని కొన్ని ప్రధాన వర్గాలు కూడా గత ఎన్నికల్లో వైసీపీకి దూరమయ్యాయి. కేవలం ఒక సామాజికవర్గాన్ని టార్గెట్ చేయడం వల్ల పోయిన ఓటు బ్యాంకు తిరిగి రాదు. మిగిలిన వర్గాల్లో నమ్మకం కలిగించకుండా కేవలం కూటమిని విడదీయాలని చూడటం వల్ల ఆశించిన ఫలితం దక్కకపోవచ్చునని చెబుతున్నారు. వైసీపీ ప్రస్తుతం ప్రజా పోరాటాలు, ప్యాకేజీలు, అభివృద్ధి వంటి అంశాల కన్నా సోషల్ ఇంజనీరింగ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. కానీ ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినప్పుడే దానికి మైలేజ్ వస్తుంది. కూటమి ప్రభుత్వంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ఎత్తిచూపడం మానేసి.. కేవలం జనసేన ఓటు బ్యాంకును చీల్చడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుంటే.. అది న్యూట్రల్ ఓటర్లలో వైసీపీపై మరింత ప్రతికూలతను పెంచే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్‌ను ఒక సామాజికవర్గ నాయకుడిగా ఫ్రేమ్ చేయాలనేది వైసీపీ దీర్ఘకాలిక వ్యూహం. దీనికి పవన్ కల్యాణ్ తన డెలివరీ, అడ్మినిస్ట్రేటివ్ స్కిల్స్‌తో ఎలా కౌంటర్ ఇస్తారనే దానిపైనే ఏపీ భవిష్యత్తు రాజకీయాలు ఆధారపడి ఉంటాయి. కూటమి బలంగా ఉన్నంతవరకు ఈ సోషల్ ఇంజనీరింగ్ మైండ్ గేమ్స్ వర్కవుట్ కావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పాలనపై పట్టు తప్పుతోందా..

విజయవాడ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ దఫా ఎందుకో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పాలనను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వంపై పూర్తిగా గ్రిప్ కొరవడినట్లుంది. గతంలో ముఖ్యమంత్రిగా చూసిన చంద్రబాబుకు, నేటి చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ఈ మాట పార్టీ నేతలే చెబుతున్నారు. జగన్ ను రాజకీయంగా బలహీనం చేయాలన్న ఆలోచన తప్ప పార్టీకి అండగా ఉన్న వారిని తమ వెంటనే ఉంచుకునే విషయంలో మాత్రం విఫలమవుతున్నారనిపిస్తుంది. అయితే చంద్రబాబు కు ఇది తెలియంది కాదు. వచ్చే ఎన్నికల్లో ఇటు పవన్ కల్యాణ్ మద్దతు, అటు బీజేపీ అండతో గెలుస్తామన్న ధీమాతోనే అలా వ్యవహరిస్తూ ఉండి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. విజయవాడ సాయికృష్ణ వ్యవహారాన్ని సరిగ్గా ప్రభుత్వం డీల్ చేయలేక పోయింది. అనవసర తల నొప్పిని కొని తెచ్చుకున్నట్లయింది. ఆదిలోనే చర్యలకు దిగి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సాయికృష్ణ వ్యవహారంలో ప్రధాన కారకులైన పోలీసులను సస్పెండ్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదు. అలాగే ఈ విషయంలో అసలు నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. చివరకు చంద్రబాబు రంగంలోకి దిగే వరకూ చర్యలు తీసుకోలేదు. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ వ్యవహారాన్ని లైట్ తీసుకున్నారు. చివరకు సిట్ ను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సంఘటన తెలిసిన వెంటనే సమర్ధుడయిన టీడీపీ నేతను ఆ కుటుంబం వద్దకు పంపి ఉంటే బాగుండేది. వంగవీటి రాధా కృష్ణ లాంటి నేతలయితే మరింత బాగుండేదన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. వంగవీటి రాధా వెళ్లి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదంటున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకు ఉన్న కాపు సామాజికవర్గంపై వైసీపీ కన్నేసిందని తెలుసు. పవన్ కల్యాణ్ నుంచి ఆ వర్గాన్ని వేరు చేసే యత్నం చేస్తుందని తెలుసు. కానీ ప్రభుత్వం, పార్టీ కానీ పెద్దగా పట్టించుకోకపోవడంతోనే ఈ సమస్య తీవ్రమయిందన్న అభిప్రాయం టీడీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. రెండేళ్లు పూర్తయింది. మూడేళ్లు మరింత కూటమి ప్రభుత్వానికి కీలకం. కాపు,కమ్మ, బీసీ, మాదిగ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోకపోతే మాత్రం తీవ్ర నష్టం జరిగే అవకాశముంటుందన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచే వ్యక్తమవుతుంది. తస్మాత్ జాగ్రత్త.. అంటూ చెబుతున్నారు.

# ఆరు ఆలయాలకు శ్రీ వాణి నిధులు

విజయవాడ : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టు నిధులను ఉపయోగించి ఆరు దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఇందులో ఏపీ నుంచి మూడు ఆలయాలు, తెలంగాణలోని మూడు ఆలయాలు ఉన్నాయి. ఆయా ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం శ్రీవాణి ట్రస్టు నిధుల కేటాయింపునకు సైతం ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. సిద్ధిపేట జిల్లాలోని దొమ్మాటలో ఉన్న మహాకాళేశ్వర ఆలయానికి అత్యధికంగా రూ.4.60 కోట్లు కేటాయించారు.శహిందూ దేవాలయాల అభివృద్ధి. హిందూ ధర్మపరిరక్షణ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు, శ్రీవాణి ట్రస్ట్ తీర్మానాల మేరకు తెలుగు రాష్ట్రాలలోని ఆరు దేవాలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆరు ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం శ్రీవాణి ట్రస్టు నిధులను ఖర్చుచేసేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఇక ఆ ఆరు దేవాలయాల విషయానికి వస్తే.. ఈ జాబితాలో ధర్మవరం సిద్ధయ్యగుట్టలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, అనకాపల్లి జిల్లా మునగపాకలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, కర్నూలు జిల్లాలోని హుస్సేనాపురం సుంకులమ్మ, మారెమ్మ ఆలయం, తెలంగాణకు సంబంధించి సికింద్రాబాద్ శ్రీగిరిలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, సిద్ధిపేట జిల్లాలోని దొమ్మాట మహాకాళేశ్వర ఆలయం, సంగారెడ్డి జిల్లా కించన్ పల్లి లక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి.అలాగే ఏయే ఆలయాలకు ఎంత మొత్తం నిధులు కేటాయించాలనే దానికి కూడా ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలియజేసింది. ఈ ఆరు ఆలయాల్లో అత్యధికంగా దొమ్మాట శ్రీమహాకాళేశ్వర ఆలయం అభివృద్ధి కోసం 4 కోట్ల 60 లక్షలు శ్రీవాణి ట్రస్టు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతించింది. మునగపాక వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.1.75 కోట్లు, హుస్సేనాపురం సుంకులమ్మ, మారెమ్మ దేవాలయానికి రూ.1.10 కోట్లు, కించన్ పల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.1.09 కోట్లు, శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.50లక్షలు, ధర్మవరం శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి రూ.50.85లక్షల చొప్పున కేటాయించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.మరోవైపు శ్రీవాణి ట్రస్టు నిధులను కేవలం హిందూ దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. హిందూ ఆలయాలకు సంబంధించిన నిధులను వాటి పరిరక్షణకు మాత్రమే ఉపయోగిస్తామని ఆనం తేల్చిచెప్పారు. ఇదే సమయంలో షిరిడీ సాయిబాబా హిందూ ధర్మశాస్త్రాలలో లేరన్న దేవాదాయ శాఖ మంత్రి.. షిరిడీ సాయి ఆలయాలకు శ్రీవాణి ట్రస్టు నిధులను ఖర్చు చేసేది లేదనే క్లారిటీ పరోక్షంగా ఇచ్చారు.

# మూడో లైన్ కు ఓకే..

గుంటూరు : గుంటూరు – బాపట్ల జిల్లాల సరిహద్దుల్లో ఉండే వేమూరు రైల్వేస్టేషన్‌కు మంచిరోజులు వచ్చాయి. రైల్వేస్టేషన్‌లో మూడో లూప్‌లైన్ నిర్మాణానికి రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం రూ.20.58 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో మూడో లూప్‌లైన్ నిర్మాణంతో పాటుగా ప్లాట్ ఫారంల విస్తరణ, తాత్కాలిక నిల్వకేంద్రాలు, అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నిర్ణయంతో వేమూరు, తెనాలి ప్రాంత ప్రజలకు ఉపయోగం ఉంటుందని అధికారులు చెప్తున్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలోని పలు రైల్వేస్టేషన్ల రూపురేఖలు మారిపోతున్నాయి. తాజాగా వేమూరు రైల్వేస్టేషన్ కు మంచి రోజులు వచ్చాయి. బాపట్ల-గుంటూరు జిల్లాల సరిహద్దులలో వేమూరు రైల్వేస్టేషన్ ఉంటుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా రైళ్ల రద్దీ అధికంగా ఉంది. దీంతో గూడ్సు రైళ్లను ఆపేందుకు, సరుకు లోడింగ్ ప్రక్రియకు అంతరాయాలు కలుగుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారం చూపించేందుకు రైల్వేశాఖ వేమూరు రైల్వేస్టేషన్‌లో మూడో లూప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదించింది. తాజాగా ఇందుకోసం రైల్వేశాఖ నిధులు కేటాయించింది. వేమూరు రైల్వేస్టేషన్‌లో లోడింగ్, అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు గానూ.. మూడో లూప్‌లైన్ నిర్మాణం కోసం రైల్వేశాఖ రూ.20.58 కోట్ల నిధులు కేటాయించింది.మూడో లూప్ లైన్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే వేమూరు రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలకు అడ్డంకులు ఉండవని అధికారులు చెప్తున్నారు. సరుకు రవాణా చేసే గూడ్స్ రైళ్లను లూప్‌లైన్‌లోకి మళ్లించి.. సరకు లోడింగ్, అన్‌లోడింగ్ చేయవచ్చని చెప్తున్నారు. దీంతో రైళ్ల రాకపోకల సమయం ఆదా కావటమే కాకుండా, సరకు రవాణా వేగం కూడా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ లూప్‌లైన్ నిర్మాణంతో ఇటు బాపట్ల, అటు గుంటూరు రెండు జిల్లాలకు కూడా ప్రయోజనం చేకూరనుంది.

మూడో లూప్‌లైన్ నిర్మాణంతో ఈ ప్రాంత రైతులు తమ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో, వేగంగా రవాణా చేసేందుకు వీలు కలుగుతుంది.

అలాగే ఇతర రాష్ట్రాల నుంచి కూడా పురుగుల మందులు, ఎరువులు, విత్తనాలు వంటి వాటిని వేగంగా దిగుమతి చేసుకోవడానికి కూడా అవకాశం ఉందని రైల్వే అధికారులు చెప్తున్నారు. రైల్వేశాఖ కేటాయించిన రూ.20.58 కోట్లతో మూడో లూప్‌లైన్ నిర్మాణం మాత్రమే కాకుండా.. గూడ్స్ రైళ్లు సులువుగా వచ్చి వెళ్లేలా ప్లాట్‌ఫారాల విస్తరణ కూడా చేపట్టనున్నారు. రైల్వేస్టేషన్ వద్ద అంతర్గత రోడ్ల నిర్మాణం.. తాత్కాలిక నిల్వ కేంద్రాలను సైతం అధికారులు ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా కేంద్ర రైల్వేశాఖ తీసుకున్న నిర్ణయంతో వేమూరు, తెనాలి ప్రాంతంలోని కార్మికులు, హమాలీలు, ఆటో, లారీ డ్రైవర్లకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని అధికారులు చెప్తున్నారు

# కుంగిపోతున్న ఊడలమర్రి

ఒంగోలు : మార్కాపురం జిల్లా కనిగిరి దుర్గం దొరువుకు వందల ఏళ్ల చరిత్ర ఉంది. కనిగిర కేంద్రంగా కొండపై ఓ కోటను నిర్మించి ఇక్కడ నుంచే రాజులు పాలన కూడా చేశారు. ఆ కనిగిరి కొండ కింద ఉండే దొరువు గట్టుపై ఓ పెద్ద మర్రి చెట్టు చరిత్రకు ఆనవాళ్లుగా ఉంది. ఇప్పుడు ఆ చరిత్రను చెరిపేసే దుశ్చర్యలను కొందరు చేస్తున్నారు. వారం రోజుల కింద రెండు భారీ కొమ్మలు విరిగిపోగా.. తాజాగా మరో నాలుగు నేలవాలడం ప్రకృతి ప్రేమికులను కలవరపెడుతోంది. చారిత్రక ప్రదేశాలను కాపాడాల్సిన అవసరం చాలా ముఖ్యం. అవి కేవలం చరిత్రకు ఆనవాళ్లు మాత్రమే కాదు.. మన భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలు కూడా. పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుత మార్కాపురం జిల్లాలోని కీలక ప్రాంతమైన కనిగిరి కోట ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగింది. కనిగిరి కొండ కింద ఉండే దొరువు మార్కాపురం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. అక్కడ ఉన్న ఊడల మర్రి ఎవరో దుండగులు నిప్పు పెట్టడం ఇప్పుడు కలకలం సృష్టించింది.కనిగిరి దుర్గం దొరువు దగ్గర ఉండే మర్రిచెట్టుతో ఆ ప్రాంత ప్రజలకు ఎన్నో జ్ఞాపకాలు. చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా అందరూ ఆ ఊడల మర్రి కింద కాసేపు సేద తీరుతారు. ఆ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు అదో తీపి గుర్తు. పిల్లలు కాసేపు అక్కడికి వచ్చి ఆటలాడుకుంటూ ఉంటారు. ప్రకృతి ప్రేమికులు, ఎవరైనా కొత్తగా వచ్చిన వాళ్లు ఆ ప్లేస్‌లో సెల్ఫీలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు.అలాంటి మహావృక్షానికి ఇప్పుడు పెద్ద ముప్పే వచ్చింది. వారం రోజుల కిందట రెండు భారీ కొమ్మలు విరిగిపోగా ఆదివారం రాత్రి మరో నాలుగు నేలవాలాయి.

మర్రిచెట్టు మాను కూడా ఓ వైపు ఒరిగిపోయి కళా విహీనంగా మారిపోయింది. దాంతో పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యావరణ శాస్త్రవేత్తలతో పరిశీలించి చెట్టు సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.అయితే, కొందరు వ్యక్తులు కావాలనే చెట్టు తొర్రల్లో నిప్పు పెట్టడంతో పాటు.. చెట్టు మొదలులో యాసిడ్ వంటివి పోయడంతో కొమ్మలు పటుత్వం కోల్పోయి ఒక్కొక్కటిగా విరిగిపోతున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ కొందరు వ్యక్తులు ఈ మర్రిచెట్టుకు దగ్గరలో ఉండే స్థలాన్ని ఆక్రమించేందుకు యంత్రాలతో చెట్టు కొమ్మలను నరికేశారని కూడా స్థానికులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఇప్పటికైనా అధికారులు పూనుకుని ఈ చారిత్రక ఆనావళ్లకు రక్షణ కల్పించాలని స్థానికులు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

# జనసేన గూటికి..



విశాఖపట్టణం : ట్రెండ్‌కి తగ్గట్టు ఎప్పటి కప్పుడు పొలిటికల్ ప్లేగ్రౌండ్ మార్చే ఆ మాజీ మంత్రి ఇప్పుడు కొత్తగా ఆలోచిస్తున్నారా? ఇప్పటి వరకు తాను ఎంట్రీ ఇవ్వని పార్టీలోకి అడుగుపెట్టబోతున్నారా? ఆ మాజీ మంత్రి రాజకీయ గమ్యస్థానం ఫిక్స్ అయింది, ఇక పార్టీ మారే ముహూర్తమే మిగిలి ఉందన్న ప్రచారం నిజమేనా? ఎవరా ఎక్స్ మినిస్టర్? ఏ పార్టీలోకి వెళ్ళాలనుకుంటున్నారు? రాజకీయాల్లో ఎంత ఎక్కువ సహనంతో ఉంటే అంత మంచి పదవులు దక్కుతాయన్నది విస్తృతాభిప్రాయం. అందుకు చాలా ఉదాహరణలు కూడా కనిపిస్తుంటాయి. అదే సమయంలో దుందుడుకు నిర్ణయాలు తీసుకుని దెబ్బతిన్న వాళ్ళకు కూడా కొదవలేదు. ఈ విషయాన్ని బాగా ఒంటబట్టించుకుని సమయానుకూల నిర్ణయాలు తీసుకునే ఉత్తరాంధ్ర పొలిటికల్ లీడర్స్‌లో ఒకరు అవంతి శ్రీనివాస్. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఒకటి రెండు సార్లు మాత్రమే స్పందించిన అవంతి రీఛార్జ్ మోడ్‌లోకి వచ్చారన్న సంగతి ఆసక్తి రేపుతోంది. అదే సమయంలో ఆయన ఏ పార్టీలో చేరతారన్న చర్చలు ఇంకా ఇంట్రస్టింగ్‌గా జరుగుతున్నాయి. రెండు సార్లు ఎమ్మెల్యే, ఒక సారి ఎంపీగా గెలిచిన ముత్తంశెట్టి శ్రీనివాస్ అలియాస్ అవంతి శ్రీనివాస్ మూడు సార్లు మూడు వేరువేరు పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఎన్నికలకు ముందు పోటీ చేసే సీటే కాదు, గెలిచే పార్టీ మీద ఆయన పర్ఫెక్ట్ సర్వేలతో రంగంలోకి దిగుతారనే ప్రచారం ఉంది. మెగాస్టార్‌గా చిరంజీవి ఊపు, కాపు ఫ్యాక్టర్ లెక్కలేసుకుని 2009లో తొలిసారి భీమిలి నుంచి ప్రజారాజ్యం పార్టీ తరపున బరిలో దిగి గెలిచారు అవంతి. తర్వాత 2014లో టీడీపీ గూటికి చేరి అనకాపల్లి ఎంపీగా విజయం సాధించారు. ఇక 2019లో వైసీపీలో చేరిన శ్రీనివాస్ పట్టుబట్టి మరీ భీమిలి అసెంబ్లీ సీటు దక్కించుకున్నారు. ఆ ఎన్నికల్లో గ్రేటర్ విశాఖ పరిధిలో మూడు స్థానాలు వైసీపీ గెలుచుకోగా నాలుగు సీట్లు టీడీపీ కైవసం చేసుకుంది. పెందుర్తి, గాజువాక నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఫస్ట్ టైం కావడం, కాపు ఈక్వేషన్‌తో వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఛాన్స్ కొట్టేశారాయన. నాడు మూడేళ్లు జిల్లాలో ఏకైక మంత్రిగా ఓ వెలుగు వెలిగారు. ఈ సమయంలో టీడీపీ, జనసేనలను విపరీతంగా టార్గెట్ చేసేవారు అంతి. ఆ విషయంలో సొంత సామాజికవర్గంలో వ్యతిరేకత వచ్చినా? పార్టీ లైన్ మాత్రం తప్పలేదనే నమ్మకాన్ని అధినాయకత్వానికి కలిగించగలిగారని అంటారు. దాంతో ఇక కప్పదాట్లు ఉండబోవని, ఫ్యాన్ పార్టీకి ఫిక్స్ అయ్యారనే అంతా ఊహించారు. కానీ 2024 ఎన్నికలు ముగిసి కూటమి అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కొత్త ఆప్షన్ ఎంచుకున్నారు ఈ మాజీ మంత్రి. వైసీపీ వైఫల్యాలను ఏకరువు పెట్టి మరీ బయటకు వచ్చారు. రాజకీయాల్లో తీరిక లేని కారణంగా ఫ్యామిలీ బిజినెస్ అయిన విద్యా సంస్థల అభివృద్ధిపై దృష్టి పెట్టలేక పోయానని సన్నిహితులతో చెబుతూ వచ్చారు. దీంతో ఎన్నికలు సమీపించే వరకు ఆయన అదే స్టాండ్‌లో ఉంటారని అంతా భావించారు. కానీ అవంతి మాత్రం అంతర్గతంగా కూటమి పార్టీలతో సఖ్యత కోసం ప్రయత్నిస్తున్నారట. ఆ దిశగా టీడీపీ, బీజేపీ పెద్దలకు దగ్గరయ్యే ప్రయత్నాల్లో ఉన్నట్టు చాలాకాలం ప్రచారం జరిగింది. అయితే, తనకు పొలిటికల్ విక్టరీని పరిచయం చేసిన చిరంజీవి ఫ్యామిలీతో ఉన్న పరిచయాల కారణంగా జనసేన వైపు మొగ్గు చూపవచ్చని అంటున్నారు. ఇందుకు రెండు కారణాలను కూడా చెబుతున్నారు కొందరు. ఒకటి నియోజకవర్గ పునర్విభజన కాగా రెండోది పోటీకి అనువైన స్థానం ఎంపిక. అలాగే మరోసారి ఎంపీగా పోటీ చేసే అవకాశం వస్తే బాగుండునని కూడా ఆశిస్తున్నారట. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే భీమిలి రెండు సెగ్మెంట్స్ అవుతుందని అంటున్నారు. వాటిలోని ఒక సీటులో తాను పోటీ చేసే ఛాన్స్ వస్తుందన్నది అవంతి లెక్క అట. అలాగే అనకాపల్లి జిల్లా పరిధిలో కాపు ఓట్ బ్యాంక్ ఎక్కువగా ఉన్న నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకోవాలన్నది ఆయన సెకండ్ ఆప్షన్‌గా తెలుస్తోంది. ప్రస్తుతం తాను రాజకీయంగా న్యూట్రల్ అని బయటికి స్టేట్మెంట్ ఇస్తున్నా లేటెస్ట్‌గా తన మనసులో మాటను సన్నిహితుల దగ్గర బయటపెడుతున్నారట. దాన్నిబట్టి చూస్తే జనసేన వైపు అడుగులేయడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వచ్చే ఎన్నికల్లో జనసేన ఎక్కువ సీట్లు తీసుకుని పోటీ చేస్తుందన్న అభిప్రాయమైతే చాలా మందిలో ఉంది. దాంతో గ్లాస్ పట్టుకుంటే సేఫ్‌గా ఉంటామని మాజీ మంత్రి అనుకుంటున్నట్టు సమాచారం. అలాగే? జనసేన అధిష్టానానికి కూడా మొదట్లో అవంతి మీద ఉన్న అభిప్రాయం మారినట్టు తెలుస్తోంది. బలమైన నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారు

# సర్-2026 జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందే..

హైద్రాబాద్ ; సర్-2026 (ప్రత్యేక సమగ్రసవరణ(సర్)జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఏళ్లుగా ఓటేస్తున్నామంటే అలా కుదరదని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా ఇలా చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి(డీఈవో), జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలు నింపినవారి వివరాలతో మాత్రమే ముసాయిదా ఓటరు జాబితా తయారవుతుంది. ముసాయిదాలోని ఓట్లపై నెల రోజుల పాటు ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామన్న ఆయన ఆయా ఓటర్లకు నోటీసులు ఇస్తామని చెప్పారు. ఓటరు తగు పత్రాలను అందజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు.

గుర్తింపు కార్డుల అవసరం లేదు

అక్టోబరు 1, 2026న తుది ఓటరుజాబితా ముద్రిస్తామని, ముసాయిదా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటికి వచ్చిన సమయానికి తాళం వేసి ఉంటే తలుపు, కిటికీల నుంచి పత్రాలను లోపలికి వేస్తారని పేర్కొన్నారు. వాటిలో వివరాలు నింపి సిద్ధంగా ఉంచుకోవాలన్న ఆయన మరో రోజు బీఎల్వో వచ్చి పత్రాలను తీసుకుంటారని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలతో ఎలాంటి గుర్తింపు కార్డులను ఇవ్వాల్సిన అవసరం లేదు.

జాబితాలో పేరు లేకుంటే?

ఎన్యుమరేషన్ పత్రాన్ని అధికారులు ఇవ్వరు. వారు ఓటరుగా నమోదయ్యేందుకు ఎప్పటిలాగే ఫారం-6 నింపాల్సి ఉంటుంది. వారికి సర్-2026 సర్వేతో ఎటువంటి సంబంధం ఉండదు. ఇటీవల ఎన్నికల్లో ఓటు వేసిన నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి ఇల్లు మారిన ఓటర్లకు కూడా ఎన్యుమరేషన్ పత్రం ఇచ్చేది ఉండదు. ప్రస్తుత ఓటరు గుర్తింపు కార్డులోని అడ్రస్?లోనే సదరు వ్యక్తులు ఎన్యుమరేషన్ ఫారం అందుకోవాలి. ఆ చిరునామాతోనే వివరాలను నింపి ఇవ్వాలి. హైదరాబాద్ నగరంలో వివిధ రాష్ట్రాల ఓటర్లను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఇంగ్లీష్?లో ముద్రించిన ఎన్యుమరేషన్ పత్రాన్ని పంపిణీ చేస్తున్నారు.

ఓటరు సంతకం చేయాలి

ఎన్యుమరేషన్ పత్రంలో నింపిన వివరాలు సరైనవని తెలుపుతూ ఓటరు లేదా ఓటరు కుటుంబ సభ్యులు సంతకం చేయాల్సి ఉంటుంది. జూనియర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బందిని బీఎల్వోలుగా నియమించారు.వారు ప్రతి పత్రాన్ని పరిశీలించి అందులోని వివరాలను బీఎల్వో యాప్‌లో



# రాజకీయ లబ్ధి కోసం ముంపు బాధితులను వాడుకోవద్దు

## ముంపు గ్రామాల అభివృద్ధికి పెండింగ్ పరిహారాల, ప్యాకేజీలను అందించుటకు చొరవ చూపండి

## రాజకీయాలను పక్కన పెట్టి ఐక్యంగా ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారమయ్యే వరకు కలిసి నడుద్దాం

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్

గజ్వేల్:25 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల అభివృద్ధికి బాధితులకు అండగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు గజ్వేల్ పట్టణ ప్రజలు, ప్రభుత్వ అధికారులు అండగా ఉండాలని వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా అన్ని వర్గాల వారు కలిసి రావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి విజ్ఞప్తి చేసినారు . స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజలను మాయ మాటలు చెప్పి మోసపూరిత విధానాలతో గ్రామాలను ఖాళీ చేపించి పూర్తిస్థాయిలో నష్టపరిహారాలు,ప్యాకేజీలు కాలనీలో మౌలిక వసతులు కల్పించలేదని అన్నారు.గతంలో ముంపు బాధితుల పక్షాన గొంతు విప్పిన ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముంపు గ్రామాల అభివృద్ధిపై వారికి రావలసిన నష్టపరిహారాలు ప్యాకేజీలు అందించడంలో ఓపెన్ ప్లాట్ల, ఇచ్చిన ఇండ్లను రిజిస్ట్రేషన్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, ప్రస్తుత బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యులు గతంలో ముంపు గ్రామాల పక్షాన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ఉన్నప్పటికీ బాధితుల సమస్యలపై సరైన విధంగా స్పందించడం లేదని పరిష్కారానికి కృషి చేయడం లేదని అన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రధాన రాజకీయ పార్టీలు వారి రాజకీయ లబ్ధి కోసం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని ఆ రాజకీయాలలో ముంపు గ్రామ ప్రజలు బలికావద్దని ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు,ముంపు గ్రామాల ప్రజలు,గజ్వేల్ పట్టణ ప్రజలు సర్వస్వం త్యాగం చేసిన ముంపు గ్రామ ప్రజల పక్షాన అండగా నిలబడాలని అన్నారు

ముంపు గ్రామ ప్రజల గృహ నిర్మాణాల పర్మిషన్,టాక్సీ మినహాయింపులు చట్టపరమైన పద్ధతిలో నిర్ణయించాలని దొడ్డి దారిలో వసూళ్ల కార్యక్రమాలు చేపట్టవద్దని ముంపు గ్రామ ప్రజల మధ్య చిచ్చుపెట్టే పద్ధతులు చేయొద్దని ఏదైనా విషయం ఉంటే అవగాహన కల్పించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు వెళ్లాలని అధికారులను హెచ్చరిస్తున్నామన్నారు ముంపు గ్రామాలలోని యువతి యువకులకు ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వాధికారులు ప్రణాళికలు తయారు చేయాలని డిమాండ్ చేసినారు ముంపు గ్రామాల కాలనీలలో కనీస మౌలిక వసతులు నీటి సరఫరా,వీధిలైట్లు, మురుగు కాలువల శుద్ధి,రోడ్లు వంటి పనుల కోసం మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ చర్యలు చేపట్టాలని కోరినారు



# డ్రగ్స్, చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

### గజ్వేల్ సిఐ రవికుమార్

గజ్వేల్:25 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా పోలీసు కమిషనర్ రశ్మి పెరుమాళ్ ఆదేశాల మేరకు గురువారం గజ్వేల్ సిఐ రవికుమార్,డ్రగ్స్ రహిత తెలంగాణ లీగల్ ఫోర్స్ కార్యక్రమం గజ్వేల్ లో సెయింట్ జోసెఫ్ , సాయి జిడిఆర్ పాఠశాలలు ,ప్రగతి కాలేజ్ విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో డ్రగ్స్ రహిత తెలంగాణ కార్యక్రమం సిఐ రవికుమార్,పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ రవికుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మత్తు




మాత్రలు వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరం అన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యభ్యాసం పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మాదకద్ర వ్యాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబం సామాజిక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.యువత తప్పుడు స్నేహితులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గ్రామాలలో గ్రామీణ యువతలో అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణమే మా లక్ష్యం,యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటంలో కుటుంబ సభ్యులు,మహిళలు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని అన్నారు.యువత విలువైన జీవితాలను నాశనం చేసే మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు తెలంగాణ లీగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో నిరంతరం డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం,అలాగే ఒలింపిక్ అసోసియేషన్ తరఫున నిర్వహించిన రన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసామని తెలిపారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వారు 1908 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి తెలియజేయవచ్చు,సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, కాల్ చేయడం సాధ్యం కాని పరిస్థితుల్లో సంబంధిత వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపి సమాచారాన్ని అందించవచ్చని తెలిపారు అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాలు విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై స్రవంతి,ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# సీఎస్ గా సంజయ్ జాజు..?

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కె. రామకృష్ణారావు పదవీ కాలం నెలాఖరులో ముగుస్తుంది. కొత్త సీఎస్ ఎంపికపై గత కొన్ని రోజులుగా సచివాలయ వర్గాల్లో ఉత్కంఠ నడుస్తోంది. ఈ రేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత నమ్మకస్తుడిగా, ఐటీ, పురపాలక శాఖల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న జయేష్ రంజన్ పేరు బలంగా వినిపించిన ప్పటికీ.. అనూహ్యంగా సంజయ్ జాజు వైపే ప్రభుత్వం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు రావడం కేవలం లాంఛనమేనని తెలుస్తోంది.తెలంగాణ క్యాడర్‌కు చెందిన సంజయ్ జాజు 1992 బ్యాచ్‌కు చెందిన అత్యంత సీనియర్ ఐఏఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్ర సర్వీసుల్లో ఆయనకు ఉన్న అపారమైన పరిపాలనా అనుభవం ఈ కీలక పదవికి ఆయనను ఎంపిక చేయడానికి ప్రధాన కారణమైంది. గతంలో ఆయన కేంద్ర రక్షణ శాఖ అదనపు కార్యదర్శిగా, సమాచార-ప్రసార శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం కేంద్రంలో డెవలప్‌మెంట్ ఆఫ్ నార్త్ ఈస్టర్న్ రీజియన్ కార్యదర్శిగా ఢిల్లీలో డెప్యుటేషన్‌పై సేవలందిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ అయిన శశాంక్ గోయల్ మరికొద్ది నెలల్లో రిటైర్ కానుండటం, మరో సీనియర్ అరవింద్ కుమార్ సస్పెన్షన్‌లో ఉండటంతో.. క్లీన్ ఇమేజ్, అపార అనుభవం ఉన్న సంజయ్ జాజుకు లైన్ క్లియర్ అయింది.సీఎం రేవంత్ ను సంజయ్ జాజు ఢిల్లీలో కలిశారు. ఆయనను కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ చేస్తూ కేంద్రం కూడా ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఏపీలో ఐటీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో.. ప్రజలకు ప్రభుత్వ సేవలను డిజిటల్ రూపంలో చేరువ చేసిన విప్లవాత్మక మీసేవ పోర్టల్‌ను డిజైన్ చేసి, విజయవంతంగా అమలు చేసింది సంజయ్ జాజునే . ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ జాతీయ ఈ-గవర్నెన్స్ గోల్డ్ అవార్డు కూడా దక్కింది.సంజయ్ జాజు ఎంపిక వెనుక ఉన్న మరో ప్రధాన సానుకూల అంశం.. ఆయనకు కేంద్ర ప్రభుత్వ పెద్దలతో ఉన్న సత్సంబంధాలు. ఢిల్లీ సర్కిల్స్‌లో మంచి పట్టున్న అధికారి కావడం వల్ల కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతుల సాధనలో ఆయన కీలకంగా మారుతారని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనికి తోడు ఆయన సర్వీస్ కాలపరిమితి 2028 మార్చి వరకు ఉండటం మరో పెద్ద అడ్వాంటేజ్. అంటే కొత్తగా వచ్చే సీఎస్ కనీసం రెండేళ్లకు పైగా సుదీర్ఘ కాలం పదవిలో కొనసాగే అవకాశం ఉంటుంది.

# రియల్ ఎస్టేట్‌లో ఓవర్ సప్లై థియరీ

## - మిగిలిపోతున్న భారీ వెంచర్లు

హైదరాబాద్ : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒక సైలెంట్ క్రైసిస్ నడుస్తోంది. ఒకప్పుడు ఇండియాలోనే అత్యంత వేగంగా దూసుకుపోయిన ఈ ప్రాపర్టీ మార్కెట్, ఇప్పుడు విపరీతమైన ఓవర్‌సప్లై సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. హైదరాబాద్ లోకల్ మార్కెట్‌లో దాదాపు 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ నిపుణులు డాక్టర్ నంది రామేశ్వరరావు గారి అంచనా ప్రకారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా అంతటా కలిపి లక్షల అపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి లేదా పనులు పూర్తికాక మధ్యలోనే నిలిచిపోయాయి.సోషల్ మీడియాలో కేవలం ఒక 50 వేల ఫ్లాట్లే అమ్ముడుపోకుండా ఆగిపోయాయని జరుగుతున్న ప్రచారంలో అస్సలు నిజం లేదని ఈ సంచలన నిజాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రౌండ్ రియాలిటీ అంతకంటే చాలా ఘోరంగా ఉంది. అందుకే ఇండస్ట్రీ ఇన్‌సైడర్స్ ఈ పరిస్థితిని బిల్డర్లు, ఇన్వెస్టర్లు, ఏజెంట్ల పాలిట గా అభివర్ణిస్తున్నారు.ఈ తీవ్రమైన మందగమనం అటు ప్రీమియం హై-రైజ్ లగ్జరీ ప్రాజెక్టులను ఇటు స్టాండ్-అలోన్ మల్టీ-స్టోరీ బిల్డింగులను సమానంగా దెబ్బతీసింది.

**ది హై-రైజ్ క్లస్టర్స్ :**

వెస్ట్రన్ హైదరాబాద్‌లోని మెయిన్ ఐటీ కారిడార్స్ ముఖ్యంగా కోకాపేట్, నార్సింగ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, తెల్లాపూర్ ఏరియాల్లో ఆకాశాన్నంటిన ల్యాండ్ రేట్ల వల్ల బిల్డర్లు విపరీతంగా అంతస్తుల మీద అంతస్తులు కట్టేశారు. ఒక్క కోకాపేట్ ఏరియాలోనే వేలాది హై-రైజ్ ఫ్లాట్లు ఫైనల్ స్టేజ్‌కు రాగా, ఇంకా వేల సంఖ్యలో ఫ్లాట్లు ప్లానింగ్, కన్స్ట్రక్షన్ స్టేజ్‌లో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఎకరం భూమి ధర 2019లో 39 కోట్ల నుండి ఇటీవల ఏకంగా 237 కోట్లకు చేరింది. పెట్టిన ఖర్చు రికవర్ చేసుకోవడానికి బిల్డర్లు భారీ హై-రైజ్ కాంప్లెక్స్‌లు కట్టక తప్పలేదు.

**ది స్టాండ్-అలోన్ మార్కెట్**

లగ్జరీ జోన్స్ కాకుండా బయట చూసుకుంటే కూకట్‌పల్లి, బాచుపల్లి, నాగోల్, ఉప్పల్, పటాన్ చెరు లాంటి ఏరియాల్లో 5 నుండి 10 అంతస్తులు ఉండే వేలాది స్టాండ్-అలోన్ బిల్డింగ్స్ వెలిశాయి. ఈ ప్రాంతాల్లోని లక్షలాది 2బీహెచ్‌కే, 3బీహెచ్‌కే ఫ్లాట్లను కొనడానికి ఇప్పుడు జనాలు అస్సలు ముందుకు రావట్లేదు.డిమాండ్ ఈ రేంజ్‌లో ఒక్కసారిగా పడిపోవడానికి కొన్ని బలమైన జియోపొలిటికల్ మాక్రో ఎకనామిక్, మరియు లోకల్ ఫ్యాక్టర్స్ కారణమయ్యాయి:

**1. టెక్ లే-ఆఫ్స్ మరియు ఇన్‌కమ్ ఇన్సెక్యూరిటీ**

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌ను నడిపించింది ఐటీ ఉద్యోగులే. అయితే గ్లోబల్ టెక్ లే-ఆఫ్స్, కంపెనీల స్ట్రాటజీలు మారడం, మరియు ఎంట్రీ లెవెల్ పనులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (రీప్లేస్ చేయడం వల్ల ఉద్యోగ భద్రత పై అందరికీ డౌట్ వచ్చింది. ఒకప్పుడు లగ్జరీ మార్కెట్‌ను శాసించిన, భారీ శాలరీలు తీసుకునే ఐటీ ప్రొఫెషనల్స్ ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందో అనే భయంతో పెద్ద పెద్ద కొనుగోళ్లను పోస్ట్‌పోన్ చేసుకుంటున్నారు.

**2. అఫోర్డబిలిటీ డిస్‌కనెక్ట్**

భూమి రేట్లు విపరీతంగా పెరగడం వల్ల 2,000+ స్క్వేర్ ఫీట్లు ఉండే ప్రీమియం హై-రైజ్ అపార్ట్‌మెంట్ల ధరలు 2 కోట్ల నుండి 5 కోట్ల రేంజ్‌కు చేరాయి. సాధారణంగా 2 కోట్ల నుండి 4 కోట్ల ఫ్లాట్ కొనాలంటే 25% డౌన్‌పేమెంట్ ( కట్టి, మిగతా దానికి హోమ్ లోన్లు చెల్లించాలి. దీనికోసం కొనేవాడికి సంవత్సరానికి కనీసం రూ.50 లక్షల నుండి రూ.60 లక్షల ఆదాయం (నెలకి దాదాపు 4 లక్షల శాలరీ) ఉండాలి. అంత సీన్ ఉన్న జనాలు మార్కెట్లో చాలా తగ్గిపోయారు.

**3. డిస్ట్రెస్ రీసేల్స్ పెరగడం**

ఈ భయం కేవలం కొత్తగా కొనేవాళ్లలోనే లేదు. 2014-2024 మధ్య మార్కెట్ పీక్స్‌లో ఉన్నప్పుడు ప్రాపర్టీస్ కొన్న వేలాది మంది ఐటీ ఎంప్లాయిస్ మరియు ఇన్వెస్టర్లు ఇప్పుడు ఉద్యోగాలు పోయి లేదా శాలరీ కట్స్ వల్ల భారీ హోమ్ లోన్ లు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. దీనివల్ల మార్కెట్లోకి సెకండరీ "డిస్ట్రెస్ సేల్స్" (నష్టాలకైనా సరే అమ్ముకోవడం) విపరీతంగా పెరిగాయి. వీరు తక్కువ రేటుకే ఫ్లాట్లను వదిలించుకోవడానికి ట్రై చేస్తుండటం బిల్డర్ల మార్కెట్‌ను మరిన్ని తిప్పలు పెడుతోంది.

**4.హైడ్రా" ఇంపాక్ట్ మరియు పాలసీ మార్పులు**

కొత్త గవర్నమెంట్ వచ్చాక తెచ్చిన హైడ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ వల్ల చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకున్నారు.




ప్రస్తుతం ప్రభుత్వం తన రూటు మార్చడంతో ఈ పానిక్ కాస్త తగ్గినప్పటికీ మొదట్లో వచ్చిన కూల్చివేతల భయం వల్ల జనాలు డబ్బులు పెట్టడానికి భయపడి వెనకడుగు వేశారు. లావాదేవీలు భారీగా పడిపోయినప్పటికీ, బిల్డర్లు ఇప్పటికే భారీ ల్యాండ్ కాస్ట్స్ వల్ల చాలా తక్కువ మార్జిన్స్‌తో రన్ అవుతున్నారు. కాబట్టి రేట ఏమీ దారుణంగా పడిపోవు. ధరలు తగ్గించడానికి బదులు, డెవలపర్లు కస్టమర్లను ఆకర్షించడానికి డిలేడ్ ఈఎంఐ స్కీమ్స్ బంగారం, లేదా లగ్జరీ కార్ల వంటి ఆఫర్లను ఇస్తున్నారు. సొంతంగా నివసించడానికి ఇల్లు కొనాలనుకునే నిజమైన ఎండ్-యూజర్స్ కోసం డాక్టర్ రామేశ్వరరావు గారు ఒక మంచి సలహా ఇస్తున్నారు. మార్కెట్లో నెలకొన్న ఈ స్తబ్దత ఒక అరుదైన, లాభదాయకమైన అవకాశం ."గడిచిన రెండేళ్లుగా రేట్లు పెద్దగా పెరగలేదు, బిల్డర్లు కూడా బార్గెన్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మీ దగ్గర గనుక ఫైనాన్షియల్ స్టెబిలిటీ ఉంటే, ఇల్లు కొనడానికి ఇదే కరెక్ట్ టైమ్. మళ్లీ ఇలాంటి ఛాన్స్ రాకపోవచ్చు." అయితే, బిల్డర్లు రేరా అప్రూవల్స్ రాకముందే భారీ డిస్కౌంట్లు ఇస్తామనే "ప్రీ-లాంచ్" విషయంలో ఆయన గట్టి వార్నింగ్ ఇచ్చారు. అప్రూవల్ లేని ప్రాజెక్టులపై 90% అమౌంట్ ముందే కట్టేయవద్దని బయర్లను కోరారు; ఎందుకంటే దాదాపు 80% మంది చిన్న/కొత్త బిల్డర్లు ప్రస్తుతం ప్రాజెక్టులను టైమ్‌కి డెలివరీ చేయలేక చేతులెత్తేస్తున్నారు.మీ జీవితకాల సంపాదనను ఇన్వెస్ట్ చేసే ముందు ఖచ్చితంగా బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేయాలి: ఆన్‌లైన్‌లో రేరా నంబర్ వెరిఫై చేయండి, లీగల్ టైటిల్స్, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ చెక్ చేయండి, మరియు అమ్మే వ్యక్తి/సంస్థ ఖచ్చితంగా రిజిస్టర్డ్ ల్యాండ్ ఓనర్ లేదా జాయింట్ వెంచర్ పార్ట్‌నర్ అవునో కాదో కనుక్కోండి.

# ఈనెల 28 పల్స్ పోలియో కార్యక్రమం

## రాష్ట్రవ్యాప్తంగా 49.20 లక్షల మంది చిన్నారులే లక్ష్యం

పిడుగురాళ్ల : ఈనెల 28న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్ల లోపు 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయించటమే లక్ష్యంగా యంత్రాంగం సిద్ధమైంది. దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే ఈ కార్యక్రమంలో, గతంలో పోలియో చుక్కలు వేయించుకున్నప్పటికీ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా మరోసారి వ్యాక్సిన్ వేయాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పిడుగురాళ్ల పట్టణం, రూరల్ మొత్తం కలిపి సుమారుగా 12,615 మంది చిన్నారులు ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. పిడుగురాళ్ల పిహెచ్ సి పరిధిలో 3,247, ఎల్ఐసి బజార్, అన్నా క్యాంటీన్ దగ్గర ఉన్న పీహెచ్సీ నందు 2,608, కరాలపాడు పిహెచ్ సి పరిధిలో 3,301, జానపాడు రోడ్డు పి హెచ్ సి పరిధిలో 1,933, ప్రజాశక్తి నగర్ పిహెచ్ సి లో 1,526 మంది చిన్నారులు ఉన్నారు. మండలం మొత్తం 12,615 మంది చిన్నారులు పోలియో చుక్కలు వేయించుకునేటందుకు సిద్ధంగా ఉన్నారు. తొలి రోజు పోలియో కేంద్రాల్లో చుక్కలు వేయించుకోలేని వారికోసం ఆ తరువాత రెండు రోజులు ఇంటింటి సర్వే ద్వారా వ్యాక్సిన్ వేస్తారని డాక్టర్లు తెలిపారు.

### జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కంటోన్మెంట్

# కీర్తి పతాకాన్ని రెపరెపలాడించండి

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఈనెల 21న జరిగిన జూనియర్, సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి 12 బంగారు పతకాలు, 2 వెండి పతకాలను సాధించిన కంటోన్మెంట్ క్రీడాకారులు బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ ను తన నివాసంలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ పతక విజేతలను, వారి కోచ్‌లను మనసారా అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, మీరు మరింత కష్టపడి సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కంటోన్మెంట్ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని,మీ కలల సాకారానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని క్రీడాకారులకు కావాల్సిన ప్రత్యేక సహాయ సహకారాలన్నీ ప్రభుత్వం తరఫున అందిస్తానని హామీ ఇచ్చారు.క్రీడలను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా యువజన, క్రీడల అధికారి నందకిషోర్ గోకుల్, కోచ్ హేమలత, పతక విజేతలైన క్రీడాకారులు పాల్గొన్నారు

# ఎంఎస్ మక్తాలో టీఆర్ఎస్ జెండా ఎగురవేసిన కవిత

ఖైరతాబాద్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎంఎస్ మక్తా లో తెలంగాణ రక్షణ సేన జెండా ను పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఎగురవేసారు. రాజ్ భవన్ ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్ వద్ద నుంచి పాదయాత్రగా వెళ్తూ స్థానికులతో మాట్లాడారు.అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. జూన్ 2న ఉప్పల్ భగాయత్ లో చేపట్టనున్న తెలంగాణ ఉద్యమకారుల భూపోరాటం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భవిష్యత్ నీటి అవసరాల కోసం ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి

నందిగామ : భూగర్భ జలాల పరిరక్షణకు మరియు భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం అత్యంత అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.నందిగామ పట్టణం 12వ వార్డు కేవీఆర్ కాలేజ్ కాల్వకట్ట రోడ్డులో నిర్వహించిన ఇంకుడు గుంతల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అపార్ట్మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించి, ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరిస్తున్న వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాల మట్టాలను పెంచవచ్చని తెలిపారు.



## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగంలో నూతన నియామకాలు

సిద్దిపేట:25 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ మల్యగల్ల కరుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు వివిధ మండలాల ఎస్సీ విభాగ మండల అధ్యక్షుల నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు నూతన బాధ్యతలను అప్పగించినట్లు మల్యగల్ల కరుణాకర్ తెలిపారు. పార్టీ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం,సంక్షేమ పథకాల ప్రచారంలో నూతనంగా నియమితులైన నాయకులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. నియామక పత్రాలను అందజేసిన అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మరింత చేరువ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రతినిధులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో జరిగే కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### మహేశ్వరం ఎస్సి సెల్ అధ్యక్షుడు బుస్సగళ్ళ జంగయ్య

మహేశ్వరం, జూన్ 25,(ప్రజా కలం)

ఈనెల 27న మహేశ్వరం మండల కేంద్రంలో జరిగే కేటీఆర్



సమావేశాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం ఎస్సి సెల్ అధ్యక్షుడు బుస్సగళ్ళ జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ సభ్యత్వ నమోదు శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరవుతున్నారని ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అందుకు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భార్య పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## జిల్లా నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా బి. సంతోష్ బాధ్యతల స్వీకరణ.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 25.

సిద్దిపేట జిల్లా నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా సాధారణ బదిలీపై నియమితులైన బి.సంతోష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.హైమావతిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలు, మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నల్గొండ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన బి.సంతోష్ స్థానంలో ఇంతవరకు విధులు నిర్వహించిన శ్రీనివాసమూర్తి పెద్దపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు.

# సంఘసంస్కర్తలు,మేధావులు మేలుకోండి

## విద్యా వ్యవస్థను మార్చటానికి భవిష్యత్తు తరాల పురోగమనానికి మీరు కంకణం కట్టాలి

### ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

బొమ్మలరామారం, జూన్ 25,(ప్రజా కలం)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పీఠం ఎక్కాక మంచి పనులు మానేసి అన్ని ముంచే పనులు చేస్తున్నారు అని మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున బొమ్మలరామారం మండలంలోని పక్కిర్ గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ గణేష్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు, గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు



అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యా వ్యవస్థను బాగు చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చారు అని అన్నారు ఇప్పుడు హామీలను తుంగలో తొక్కి గ్రామాలలో ఉన్న బడులను ఎత్తివేసే పరిస్థితి కనిపిస్తుంది అని అన్నారు కొత్తగా మండలానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభిస్తామని ఆ భవనానికి రెండు కోట్ల రూపాయలు వెచ్చిస్తామని చెప్తున్నారు, అధికార పీఠం ఎక్కాక మంచి పనులు మానేసి అన్ని ముంచే పనులు చేస్తున్నారు అని అన్నారు ఈరోజు విద్యారంగాన్ని సంస్కరిస్తామంటూ చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అంతా గోల్మాల్ చేస్తున్నారు. చిన్న చిన్న తండాలలో గూడాలలో ఉండాల్సిన బడులు మూతపడే పరిస్థితి వచ్చింది అని అన్నారు మండల కేంద్రానికి పంపించే పరిస్థితి లేక తల్లిదండ్రులు పిల్లలను బడి మానేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు బడి ఈడు పిల్లలు 100% బడిలో ఉండాలి కానీ రేవంత్ సర్కార్ తీసుకునే నిర్ణయాలు అనేకమంది పిల్లల్ని బడికి దూరం చేసే పరిస్థితి కనిపిస్తుంది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించారు,ప్రతి గ్రామంలో ప్రైమరీ స్కూల్,మండల కేంద్రంలో హై స్కూల్, జూనియర్ కాలేజ్, జిల్లా కేంద్రంలో డిగ్రీ, పీజీ కాలేజీలు అని రేవంత్ రెడ్డి చెప్పాడు. ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రైవేట్ స్కూల్లో ఫీజుల నియంత్రణకు దోహదపడుతుందని ఎన్నికల ముందు చెప్పారు కానీ ఇప్పటివరకు ఆ కమిటీ ఊసే లేదు అని అన్నారు ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారి వేతనాన్ని 10,000/- ఇస్తామని చెప్పారు. ఇప్పుడు సర్కారు బడులలో మధ్యాహ్న భోజన పనిని వంట కార్మికులకు కాక ఎన్జీవోలకు అప్పచెప్పారు. గతంలో మూసివేసిన 6000 స్కూలను తెరిపిస్తామని, ప్రకటనకు మాత్రమే పరిమితమైనది ఈ ప్రభుత్వం అని అన్నారు విద్యా సంవత్సరం మొదలైనప్పటికీ ఇప్పటివరకు పాఠశాలల్లో యూనిఫామ్,పుస్తకాల పంపిణీ జరగలేదు అని,ఫీజు రీయంబర్స్మెంట్ పథకం అటకెక్కించారు.

డిగ్రీ, పీజీ కోర్సులు చదువుకునే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు, మరిచారు అని అన్నారు కెసిఆర్ విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా 20 లక్షల ఆర్థిక సాయం చేసేవారు,కాంగ్రెస్ పార్టీ 25 లక్షల ఆర్థిక సాయం చేస్తామని హామి ఇచ్చి ఇప్పుడా పథకమే లేకుండా చేశారు అని అన్నారు రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15% కేటాయిస్తామని చెప్పారు అంటే ఏటా 45 వేల కోట్లు కేటాయించాలి,కానీ ఈ రెండున్నర సంవత్సరాలలో 21 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి విద్య శాఖ పై నిర్లక్ష్యాన్ని చూపించారు అని అన్నారు రేవంత్ రెడ్డి నియమించిన విద్యా కమిషన్ 18 నుండి 20% నిధులు కేటాయించాలని సిఫారసు చేసింది, కమిషన్ యొక్క రెకమండేషన్ కూడా కాతరు చేయలేదు అని అన్నారు ఎన్నో హామీలు తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డికి విద్యాశాఖ సంబంధించిన హామీలు ఎందుకు గుర్తుంటాయి? అని అన్నారు డీఎస్సీ పేరిట 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు ఇప్పుడేమో టీచర్లకు జీతాలు ఎక్కువ అవుతున్నాయి మొత్తం బడ్జెట్ టీచర్ల జీతాలకే పోతున్నవి,టీచర్లు రాజకీయాలు చేస్తున్నారు అంటూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే ప్రయత్నమే కాక చదువు చెప్పే గురువులను కూడా అవమానించే కుసంస్కారం మన ముఖ్యమంత్రి ది అని అన్నారు సంఘసంస్కర్తలు,మేధావులు మేలుకోండి.. ప్రతిపక్ష పార్టీలు మాట్లాడితే రాజకీయమంటారు కాబట్టి మీరే విద్యా వ్యవస్థను మార్చటానికి భవిష్యత్తు తరాల పురోగమనానికి మీరు కంకణం కట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు మీ మాటైనా మూర్ఖపు ముఖ్యమంత్రి వింటాడేమో అని ఆశ... కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే విద్యార్థుల హాజరు పెంచడానికి సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించింది, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఈ పథకాన్ని నిలిపివేసింది,రెండున్నర ఏండ్ల తర్వాత ఈ విద్యాసంస్థ నుండి పునర్ప్రారంభించింది, ఇది కొన్ని బడులకు, కాలేజీలకు పరిమితం చేసింది అని అన్నారు ఈ మీడియా సమావేశంలో కల్లూరి రామచంద్ర రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్, పకీర్ గూడెం సర్పంచ్ బోయిని లతా నరసింహ, చీకటి మామిడి సర్పంచ్ నాగరాజ్ గౌడ్, కట్ట శ్రీకాంత్ గౌడ్,బోనం కూర మల్లేష్, రాగుల బలరాం,జూపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యమకారుల భూ పోరాటం విజయవంతం చేయాలి - కొట్టాల యాదగిరి

## - ఉద్యమకారుల భూపోరాటం పోస్టర్ ఆవిష్కరణ

- తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్‌లో భారీ బహిరంగ సభ
- ఉద్యమకారులకు 250 గజాల భూమి, నెలకు రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలి
- అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి ఆర్థిక సాయం ప్రకటించాలి

గజ్వేల్:25 జూన్ ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ పిలుపు మేరకు జూలై 2వ తేదీన హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించబోయే "ఉద్యమకారుల భూ పోరాట" బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి పిలుపునిచ్చారు.

గురువారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి,ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ భవాని వేముల,శివశంకర్ ప్రజాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పుష్కర కాలం అవుతున్నా,గత



ప్రభుత్వం గానీ, ప్రస్తుత ప్రభుత్వం గానీ ఉద్యమకారులను మోసపూరిత హామీలతో మభ్యపెడుతూనే ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తిన ఎగిసిన కెరటంలా నిలిచిన కవితమ్మకు ఉద్యమకారుల గోస, బాధలు పూర్తిగా తెలుసన్నారు. అందుకే తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రకటించిన రోజునే మొదటి అంశంగా ఉద్యమకారులకు న్యాయం చేస్తామని అక్క గర్వంగా ప్రకటించారని గుర్తుచేశారు. ఆ మొదటి ధ్యేయ సాధన కోసమే ఈ రోజు భూ పోరాటానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు.

ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల భూమి దక్కి తీరాలని, సీనియర్ సిటిజన్లయిన ఉద్యమకారులకు నెలకు రూ. 25,000 పెన్షన్ అందించాలని, అమరవీరుల కుటుంబాలకు రూ. 1 కోటి ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు, వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో గద్దెనెక్కిందని, కనీసం తెలంగాణ ఉద్యమకారులకు ఐడీ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని వారు విమర్శించారు.

'కేకే కమిటీ' పేరుతో కాలయాపన చేస్తూ ఉద్యమకారులను మోసం చేస్తున్నారని, అందుకే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి,కవిత, మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు,నాయకులు నరేందర్ రెడ్డి,రాజు, చందు,ప్రసాద్,నర్సింలు,నరేష్,హరి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికత పై సుప్రీంకు వెళ్లుతామన్న కవిత కనీసం 15 ఏళ్ళు నివసిస్తేనే లోకల్ సర్టిఫికెట్

హైదరాబాద్, జూన్ 24 (ప్రజాకలం) :

తెలంగాణ స్థానికత అంశంలో నిరుద్యోగుల హక్కులను కాపాడటానికి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాటం చేస్తామని తెలంగాణ రక్షణ సేన చీఫ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ స్థానికత – సవాళ్లు అనే అంశంపై తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశ ముగింపులో ఆమె మాట్లాడారు. ?నాలుగేళ్లు ఇక్కడ చదివితే స్థానికులుగా పరిగణించ వచ్చంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సరిగ్గా నాలుగేళ్ల క్రితం ఇదే కోర్టు దీనికి పూర్తిగా విరుద్ధమైన తీర్పునిచ్చిందని గుర్తు చేస్తూ, ఒకే అంశంపై మూడు నాలుగు ఏళ్లకు ఒకసారి తీర్పులు మారకుండా కోర్టులకు కూడా ఒకే విధానం ఉండాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ లాయర్ల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అనుభవజ్ఞులైన అడ్వకేట్లతో సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే నిరుద్యోగుల తో కలిసి తామే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. స్థానికత విషయంలో పాత ముల్కీ నిబంధనల తరహాలోనే 15 ఏళ్లు ఇక్కడ నివసిస్తేనే స్థానికులుగా గుర్తించేలా నిబంధనలు తేవాలన్నారు. గన్ లైసెన్స్ ఇచ్చేటప్పుడు ఎంత పకడ్బందీగా ఎంక్వైరీ చేస్తారో, లోకల్ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు కూడా అధికారులంతా అంతే కఠినంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం వహిస్తే అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

?రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని వ్యాఖ్యానించిన కవిత, తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ హయాంలో జరిగిన అన్ని ఉద్యోగ నియామకాలపై న్యాయ విచారణ జరిపిస్తామని ప్రకటించారు. 371డి, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో 29 వల్లే స్థానికేతరులు ఇక్కడికి వస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఉన్న జీవో 55ను రద్దు చేసి జీవో 29 తేవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తెలంగాణ ఫస్ట్ అనే భావన వచ్చేలా జీవో 29ని రద్దు చేసి పాత జీవో 55 ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రోస్టర్ విధానం ద్వారా కూడా అందరికీ న్యాయం జరిగేలా చూడాలని, దీనిపై తమ పార్టీ తరఫున ఒక కమిటీని ఏర్పాటు చేసుకుంటామని వెల్లడించారు. 2018 రాష్ట్రపతి ఉత్తర్వులను త్వరితగతిన అమలు చేస్తూ నియామకాలు చేపట్టాలని కోరారు.

ఉద్యోగ ప్రకటన చేయాలి- కవిత

రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్నారని, ప్రభుత్వం వెంటనే 20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలతో పెద్ద సంఖ్యలో నోటిఫికేషన్లు విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు. అభ్యర్థులకు నష్టం కలిగిస్తున్న జీవో 46ను వెంటనే సరిచేయాలని, వయోపరిమితి సడలింపును గతంలో ఉన్నట్లుగానే కొనసాగించాలని కోరారు. ఉర్దూ డీఎస్సీ, ఆదివాసీల కోసం ప్రత్యేక డీఎస్సీ వేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా మాట తప్పిందని విమర్శించారు. ఆదివాసీ, ఎస్టీల హక్కుల రక్షణ కోసం తమ జాగృతి సంస్థ ద్వారా ప్రత్యేక వింగ్స్ ఏర్పాటు




చేశామని,గతంలో సింగరేణిలో ఎంతోమంది ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు ఇప్పించానని గుర్తు చేశారు.

కోర్టు తీర్పుపై మేధావులు స్పందించాలి

?కోర్టు తీర్పు వల్ల నష్టం జరుగుతున్నా కొంతమంది మేధావులు తమ పదవుల కోసం మౌనంగా ఉంటున్నారని, అయితే ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో యువ తెలంగాణ పోరాట చైతన్యం స్పష్టంగా కనిపిస్తోందని కవిత కొనియాడారు. ఈ సమావేశం ద్వారా పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో సవాల్ చేయడం, 2018 ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ త్వరితగతిన అమలు, జీవో 29 రద్దు - జీవో 55 పునరుద్ధరణ, కాంగ్రెస్ ప్రభుత్వ నియామకాల పై న్యాయ విచారణ, స్థానికత కాలపరిమితిని 15 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదనలను తీర్మానాలుగా ఆమోదించినట్లు ఆమె వెల్లడించారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై ఆరోపణలు నిరాధారం

## -విమర్శలకు ముందు బీఆర్ఎస్ ఆత్మపరిశీలన చేసుకోవాలి: మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ

గజ్వేల్:25 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ డిమాండ్ చేశారు.గురువారంగజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లా నరేందర్ ఆధ్వర్యంలో




గజ్వేల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,సాంఘిక గురుకుల పాఠశాలల్లో అవినీతి జరుగుతోందంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని విమర్శించారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మంత్రి పదవికి ఎదగడాన్ని జీర్ణించుకోలేక కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.అత్యంత పేద కుటుంబం నుంచి ఎదిగి మంత్రి స్థాయికి చేరుకున్న అడ్లూరి లక్ష్మణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించిన ఆయన,మాజీ ముఖ్యమంత్రి,గజ్వేల్ ఎమ్మెల్యే కె. చంద్రశేఖర్ రావు దళితుల పేరుతో రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ వారికి తగిన న్యాయం చేయలేదని విమర్శించారు.మాదిగ జాతికి అవకాశాలు వచ్చిన ప్రతిసారీ వారిని కించపరిచే ప్రయత్నాలను మాదిగ హక్కుల దండోరా సహించబోదని హెచ్చరించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా విభాగం సమన్వయకర్త అందెల భవాని రెడ్డి,రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మేతరి రోజారాణి, ములుగు మండల అధ్యక్షుడు మైలారం సత్యనారాయణ,క్షీరసాగర్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుడ్ల పరశురామ్,దసర్లపల్లి నగేష్,చెట్లపల్లి ప్రదీప్,నల్ల ప్రవీణ్,బొడ్డు లింగం,గొంగటి కృష్ణ,గుడ్ల చంద్రయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# 30 గిన్నిస్ రికార్డులు..శివాలి సెన్సేషన్..

## -30 గిన్నిస్ రికార్డులతో తెలుగు తేజం.. గీతం పూర్వ విద్యార్థిని శివాలి చరిత్ర..

పటాన్‌చేరు, జూన్ 25 (ప్రజా కలం) ప్రతినిధి

కాగితపు కళాఖండాలతో ప్రపంచాన్ని ఆకట్టుకుంటూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి శ్రీవాస్తవ అరుదైన ఘనత సాధించింది. ఒరిగామి, పేపర్ కళల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన ఆమె ఏకంగా 30 గిన్నిస్ ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో 2016-2020 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన శివాలి శ్రీవాస్తవ, తన తల్లిదండ్రులు కవితా శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి తాజాగా మరో ఏడు గిన్నిస్ ప్రపంచ రికార్డులను అధికారికంగా అందుకుంది. దీంతో శ్రీవాస్తవ కుటుంబం సాధించిన మొత్తం రికార్డుల సంఖ్య 30కు చేరుకుంది. భారతదేశంలో అత్యధిక గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించిన వ్యక్తిగా శివాలి నిలిచింది. లక్షలాది కాగితపు కళాఖండాలను స్వయంగా రూపొందించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆమె, సృజనాత్మకతకు కొత్త నిర్వచనం ఇచ్చింది. శ్రీవాస్తవ కుటుంబ విజయగాథ సహనం, కఠోర శ్రమ, కళాత్మక నైపుణ్యం, కుటుంబ సహకారానికి ప్రతీకగా నిలిచింది. ఈ చారిత్రాత్మక విజయంపై గీతం విశ్వవిద్యాలయ నాయకత్వం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ శివాలి, కవితా శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలను అభినందించారు. కళ, ఆవిష్కరణ, సృజనాత్మకతతో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తున్న శివాలి మరిన్ని విజయాలు సాధించాలని విశ్వవిద్యాలయ వర్గాలు ఆకాంక్షించాయి..










# దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బోర్రోల్ల స్వామి.

## ఉపాధ్యక్షుడిగా బొల్లం రాజేష్ ఎంపిక.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 25.

దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దొమ్మాట గ్రామానికి చెందిన బోర్రోల్ల స్వామి, ఉపాధ్యక్షుడిగా సూరంపల్లి గ్రామానికి చెందిన బొల్లం రాజేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ ఉన్నత నాయకత్వం నియామకాలను ప్రకటించింది. వీరి ఎంపిక పట్ల మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బోర్రోల్ల స్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా పనిచేస్తానన్నారు. పార్టీ బలోపేతంతో పాటు సామాజిక న్యాయం సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లం రాజేష్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి ఉంటానన్నారు. మండలంలోని ఎస్సీ యువతను సంఘటితం చేసి పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మండల అధ్యక్షుడు పడాల రాములు, కర్నాల శ్రీనివాస రావు, సర్పంచులు బండారు లాలూ, బొక్కల నాగరాజు, గణేష్ పంచమి, జనగామ మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, రైతన్న, లలిత కృష్ణ, ప్రవీణ్, యాదవరెడ్డి, సురేందర్, ప్రసాద్, సత్తయ్య, సుధాకర్ తదితరులున్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం కార్యకర్తలకు హిత బోధ చేస్తున్న సిపిఐ రాష్ట్ర నాయకుడు భాగం హేమంతరావు




శంషాబాద్, జూన్ 25,(ప్రజా కలం)

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలబడాలని సిపిఐ రాష్ట్ర నాయకుడు భాగం హేమంతరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈరోజు నుండి ప్రారంభమైన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విప్లవ పార్టీ ఆవశ్యకత ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ప్రస్తుత సమాజంలో కమ్యూనిస్టు పార్టీకి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని సైద్ధాంతికంగా సమాజంలో నిలబడి పోరాడుతున్న పార్టీ ఎర్రజెండా పార్టీ అని ఆయన అన్నారు. కారల్ మార్క్స్ ఎంగిల్స్ సూచించిన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఐక్యత నిర్మాణం కార్యకర్తల చైతన్యం పెంచడం కోసం నిరంతరం రాజకీయ శిక్షణ శిబిరాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. రెండవ పూట క్లాసు సమకాలిన సమాజంలో మార్క్సిజం ప్రభావం అనే క్లాసును సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు బోధించారు. మార్క్స్ రచించిన మార్క్సిజం మూల సూత్రాలను కార్యకర్తలకు ఆయన బోధించారు. కమ్యూనిస్టులు జ్ఞానంతో చైతన్యంతో ఉద్యమాలు నిర్వహించాలని ప్రస్తుత సమాజంలో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని ఆయన తెలిపారు. సమాజ గమనాన్ని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా భారత దేశంలో విప్ల ఉద్యమాన్ని నిర్మించలేమని ఆయన కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. కులం మతం లౌకిక పరిరక్షణ సిపిఐ కర్తవ్యం అనే క్లాసును మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి ఉమా మహేష్ బోధించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు . ఈ రెండు రోజులపాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు ఉన్నారు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి రాష్ట్ర సమితి సభ్యులు టి రామ కృష్ణ యాది రెడ్డి ఓరుగంటి యాదయ్య బుద్ధుల జంగయ్య శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం గణేష్ ఆలయానికి కానుకల వెల్లువ..



పటాన్‌చెరు, జూన్ 25 (ప్రజా కలం) ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని గణేష్ దేవస్థానంలో హుండీ లెక్కింపు నిర్వహించగా భక్తుల కానుకల రూపంలో భారీ ఆదాయం లభించింది. గత 97 రోజుల కాలానికి సంబంధించిన హుండీ లెక్కింపులో మొత్తం రూ.31,27,189 ఆదాయం నమోదైంది.

దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి వి. రంగారావు పర్యవేక్షణలో, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. లావణ్య ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన హుండీ ద్వారా రూ.29,72,351 ఆదాయం, అన్నదాన హుండీ ద్వారా రూ.1,54,838 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఏ. హరిప్రసాద్ రెడ్డి, పాలక మండలి సభ్యులు రుక్మారెడ్డి, నరసింహ గౌడ్, మధుసూదన్ రెడ్డి, భక్తులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. దేవస్థానంపై భక్తుల విశ్వాసం మరింత పెరుగుతుండటంతో హుండీ ఆదాయం గణనీయంగా పెరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు..

# అంగన్వాడి లో వేదపండితుల ఆశీర్వచనాలతో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

## మల్యాల గ్రామ సర్పంచ్ దొమ్మాట రమాదేవి శంకర్

బొమ్మలరామారం, జూన్ 25: (ప్రజా కలం)

అక్షరాభ్యాసం ప్రతి చిన్నారి జీవితంలో ఒక పవిత్రమైన ఘట్టమని,విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని మల్యాల గ్రామ సర్పంచ్ దొమ్మాట రమాదేవి శంకర్ అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా,బొమ్మలరామారం మండలం,



మల్యాల గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం రోజున వేదపండితుల మంత్రోచ్చారణలు,ఆశీర్వచనాల నడుమ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం గ్రామ సర్పంచ్ దొమ్మట రమాదేవి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ కుమార్తె మరియు చిన్నారులు విద్యాదేవి సరస్వతి ఆశీస్సులతో తమ విద్యా ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు ఆశీర్వాదాలు అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ దొమ్మాట రమాదేవి శంకర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. చిన్నారులు విద్యలో రాణించి గ్రామానికి,తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైలారం సుదర్శన్, వార్డు మెంబర్లు మచ్చల లావణ్య రాజు,జూపల్లి లత శ్రీరాములు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు,లకడబోయిన మహేందర్, మహిళలు,గ్రామ పెద్దలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక

## రంగారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ పాలమాకుల జంగయ్య

రాజేంద్రనగర్,జూన్ 24, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) కాటేదాన్ ప్రాంతంలో జరిగిన 4వ మహాసభలో రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి



కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామస్వామి, రంగారెడ్డి జిల్లా ఎఐటియుసి కార్యదర్శులు వడ్ల సత్యనారాయణ, ఎస్ మల్లేష్, శేఖర్ రెడ్డి, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు టి.రామకృష్ణ, కొత్తూరు మండల కార్యదర్శి షకీల్, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి,శంషాబాద్ మండల ఏఐటీయూసీ కార్యదర్శి గిలక రాజు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరేష్ నాయక్, దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు ఎం శంకరయ్య, ఎల్ఐసి హోటల్లో వనంపల్లి జైపాల్ రెడ్డిని పుష్పగుచ్చం శాల్వా కప్పి సన్మానించడం జరిగింది.



# ఆదిభట్ల సీఐ రవి చట్టరీత్యా చర్యలు చూసుకోవాలి

## శంషాబాద్ డిసిపికి ఫిర్యాదు చేసిన తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

మహేశ్వరం, జూన్ 25,(ప్రజా కలం)

తుర్కయంజాల్ న్యూ శ్రీ చైతన్య కాలేజీ ఘటనపై శాంతియుతంగా ప్రజాస్వామ్యంలో భాగంగా ధర్నా చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులపై బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ గణేష్ మోడీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ విశాల నాయకులపై అమానుష్యంగా దాడికి పాల్పడిన సీఐ రవి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా శంషాబాద్ డిసిపి కి ఫిర్యాదు తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాకీ విలాస్ బాదావత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పాఠశాలలో షాహు మహారాజ్ జయంతి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 25:
గురువారం ఉదయం ముంబైలోని బైకల్ల లోగల మేఘరాజ్ సేథీ మార్గ్ మున్సిపల్ సెకండరీ స్కూల్ లో రాజశ్రీ షాహు మహారాజ్ గారి 152వ



జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని టీచర్లు విద్యార్థులు సంయుక్తంగా షాహుజీ గారి విశాల డిజిటల్ చిత్రపటం తోపాటు చిన్న విగ్రహానికి మాజీ ప్రిన్సిపల్ అర్జున్ చౌగులే పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన విద్యా రంగానికి చేసిన కృషిని చౌగులే కొనియాడారు. అనాడు మహారాజ్ గారు తన కొల్హాపూర్ సంస్థానంలో ప్రతి విద్యార్థి పాఠశాలకు తప్పకుండా హాజరు కావాలని లేనిచో తల్లిదండ్రులకు ఓ రూపాయి జరిమాన చెల్లించాలని “ఫార్మాన్” జారీ చేసిన గొప్ప విద్య ప్రేమికుడిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని మహారాజ్ గారి జీవిత చరిత్రను సవిస్తరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దయానంద్ గావ్డే, పూనం పడవి, శిల్పా జాదవ్, ఆశా జాదవ్, తస్నీం రైస్ ఖాన్, సాజిద్ షా, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు. శుక్రవారం మొహర్రం పండుగ సందర్భంగా పాఠశాలకు సెలవు కావున గురువారం జయంతి జరిపారు.

## తెలంగాణ జర్నలిస్టులారా ! చలో హైదరాబాద్ !!

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 25:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్ట్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరం (జె.డి.ఆర్.ఎఫ్) అనే సంస్థ తమ సకల జర్నలిస్టుల పక్షాన బలమైన గొంతుగా ఉన్న విషయం మీడియా లోకానికి తెల్సిందే. ఐతే జె.డి.ఆర్.ఎఫ్ పోరాట సంస్థ తెలంగాణ గడ్డపై కూడా విస్తరించాలన్న సదుద్దేశంతో మన ముందుకు వస్తుంది. మన ఉద్యమ నేపథ్యంగల తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్ట్ వర్గం ఎదుర్కొంటున్న అక్రెడిటేషన్ కార్డులు, చిన్న పత్రికలు డిజిటల్ మీడియా సమస్యలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సకల పత్రికల స్వేచ్ఛ, హక్కులు, భద్రతా తదితర అంశాలపై రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరపనున్నారు. ఈ మీటింగ్ ఆదివారం జూన్ 28న ఉదయం పది గంటలకు హైద్రాబాద్ లోని కిర్బియా రెసిడెన్సీ, ఫ్లాట్ నం: 202, స్ట్రీట్ నం: 3, తార్నాక, మేయర్ హౌస్ ప్రక్కన, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (భీంరావు అంబేడ్కర్) కార్యాలయంలో కలదు. కావున రాష్ట్రంలోని జర్నలిస్టు మిత్రులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పూలతోట కృష్ణ (o918019831679) సవినయ విజ్ఞప్తి చేస్తున్నారు.




## చౌటుప్పల్ రూరల్ నూతన సీఐ సతీష్ రెడ్డి నియామకం

భుదాన్ పోచంపల్లి జూన్ 25 ( ప్రజా కలం )




చౌటుప్పల్ రూరల్ నూతన సీఐ డి. సతీష్ రెడ్డి నియామకం. అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఆటంకం కాకుండా చూసుకుంటానని చట్ట పరంగా ఎవరైతే అవినీతికి తోడ్పడతారు వారికి కఠినంగా శిక్ష విధించబడుతుందని అన్నారు. ఈయన హాలియా సీఐగా పనిచేస్తూ బదిలీపై చౌటుప్పల్ రూరల్ సిఐ గా నియామకమయ్యారు. ఇక్కడ పనిచేసిన సీఐ రాములు ఐజి ఆఫీసుకు అటాచ్డ్ చేశారు.ఎవరైనా చట్టానికి లోబడే నడుచుకోవాలని ఉంటారో వారికి చట్టం అనుకూలంగా ఉంటుందని అన్నారు.నూతన సీఐ కి పోచంపల్లి మండల ఎస్ హెచ్ ఓ భాస్కర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాల సంఘం చైర్మెన్ గా నోముల మల్లేష్

వలిగొండ జూన్ 25 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామ మధర్ డెయిరీ పాల సంఘం చైర్మెన్ గా నోముల మల్లేష్ ను,డైరెక్టర్లుగా జువ్వగాని స్వామి,జువ్వగాని అంకి స్వామి,కందుల యాదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే డైరెక్టర్లు కొండం కృష్ణమూర్తి,జువ్వగాని రామచంద్ర,నోముల రాజమల్లు,కదిరేణి యాదయ్య లతో కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చైర్మెన్ నోముల మల్లేష్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధి కొరకు పాటుపడుతానని,పాడి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ లు నల్ల బాలయ్య,జువ్వగాని రవి,దేశబోయిన నర్సింహ,బిక్షపతి,శంకరయ్య, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ కార్యక్రమ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

### :: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 25 :(ప్రజా కలం):
జిల్లాలో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) -- 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ సంగీతతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఐ ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించడం, ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో నేటి నుండి ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు.

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, సూచనల స్వీకరణ, జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు వాటి పరిశీలన, పరిష్కారం చేపట్టి, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నియమ నిబంధనల ప్రకారమే ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరు నమోదులు ఉండకుండా పరిశీలిస్తున్నామని తెలిపారు. ఓటర్ల వివరాల ధృవీకరణలో ప్రజలు బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఇంటింటికి వచ్చే బీఎల్‌వోలకు అవసరమైన సమాచారం అందించేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంగీత, తహసీల్దార్ జయరాం, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అనేది అత్యంత విలువైనది.

### ప్రజలందరూ సర్ (ఎస్ ఐ ఆర్) లో తప్పక పాల్గొనండి

### -టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపు.

### కంది మండలం ఏడ్డుమైలారం లో సర్ ప్రక్రియ ను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి జూన్ 25( ప్రజా కలం):
ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పనిసరిగా పాల్గొనాలని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు.

ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి జరుగుతున్న సవరణ అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ , కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోగులయ్య , ఏద్దు మైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న మహేశ్వరానికి కేటీఆర్ రాక

### - ఎస్ ఐ ఆర్ సభ్యత్వ నమోదు శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా కేటీఆర్

### కేటీఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్

### మహేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్



మహేశ్వరం, జూన్ 25,(ప్రజా కలం)
ఈనెల 27న మహేశ్వరానికి కేటీఆర్ వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్,మహేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ మాట్లాడుతూ ఎల్లుండి శనివారం 27వ తేదీన ఉదయం 10 గంటలకు మహేశ్వరం మండలం హెడ్ క్వార్టర్ లో పి ఎస్ వై కన్వెన్షన్ హాల్లో మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి అధ్యక్షతన జరుగు ఎస్ ఐ ఆర్ మరియు సభ్యత్వ నమోదు శిక్షణ శిబిరానికి మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొనబోతున్నారు, కావున ఈ. కార్యక్రమానికి బూతు లెవల్ బాధ్యులు ముఖ్య నాయకులు విధిగా హాజరు కావలసిందిగా కోరారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ మహేశ్వరం సర్పంచ్ నవీన్ అభయ యాదవ్ కరోళ్ల చంద్రయ్య వెంకటేశ్వర్ రెడ్డి రమేష్ ఉపసర్పంచ్ పోల్కం బాలయ్య కటికల మహేందర్ వీధి బాబు మర్యాద రాఘవేందర్ రెడ్డి శ్రీశైలం, సప్పిడి రాజు వెంకటరాజు రెడ్డి సామెల్ రాజు అధ్యక్షుడు మన్యజేందర్ సొరసాని సురేందర్ రెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి చంద్రశేఖర్ పొట్టి ఆనంద్ దేవీలాల్ నేలకొండ శ్రీనివాస్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి పెంబర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### : మోర్తాడ్ ఎస్సై బి.రాము

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 25:
యువత గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారుల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మోర్తాడ్ ఎస్సై బి. రాము పిలుపునిచ్చారు. 'మన ఊరు – మన భద్రత' కార్యక్రమంలో భాగంగా గురువారం



మండల కేంద్రంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పోలీసులు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాము మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు, వినియోగంపై ఎవరికైనా సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలు, ప్రాణాంతక పరిణామాలపై విద్యార్థులకు, గ్రామస్తులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భోగ ఆనంద్, పాఠశాలల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, గ్రామస్తులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి సింగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీమ్ మెంబర్లుతరుణ్ తేజ్,సంతోష్

హైద్రాబాద్ జూన్ 25(ప్రజాకలం న్యూస్)
బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ పుట్టినరోజు సందర్భంగా రవి సింగ్ టీం మెంబర్లు డి.తరుణ్ తేజ్, సంతోష్ గురువారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ సంఘం

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్

హైద్రాబాద్ జూన్ 25(ప్రజాకలం న్యూస్) రిజర్వేషన్ పేరు మీద గిరిజన ఓట్లను దండుకోవడం కోసం బస్సు యాత్ర పెట్టడం సిగ్గుచేటు అని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ అన్నారు.బస్సు యాత్ర సందర్భంగా గురువారం ఉదయం నరసింహ నాయక్ ను ఆయన ఇంటి దగ్గర పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. లంబాడీలకు రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చినట్టుగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా రావలసినటువంటి రిజర్వేషన్ ను కల్పించడం జరిగింది కానీ, కాంగ్రెస్ పార్టీ ఏదో లంబాడి జాతిని ఉద్ధరించినట్టుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ప్రస్తుత ఎమ్మెల్సీగా ఉన్న శంకర్ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ వారి నియోజకవర్గం, లంబాడీల అభివృద్ధి కోసం ఏమీ అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి, సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



# మహేశ్వరం ప్రజలు తమ ఓటు హక్కును స్థానికంగానే నమోదు చేసుకోవాలి

## మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, జూన్ 25,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కేంద్రం మహేశ్వరం గ్రామంలో ప్రారంభమైన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (సర్ -- స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఏ లు), బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ లు) నిర్వహిస్తున్న పనితీరును మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్) క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కేఎల్‌ఆర్ మాట్లాడుతూ, మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న ప్రతి అర్హులైన ఓటరు తమ ఓటు హక్కును స్థానికంగానే నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, ప్రతి పౌరుడు తన ఓటును సరైన నియోజకవర్గంలో నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నుంచి బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన ఫారమ్‌లను అందజేస్తారని తెలిపారు. ప్రజలు తమ వ్యక్తిగత వివరాలు, చిరునామా, కుటుంబ సభ్యుల సమాచారం, ఫోటోలు తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన వివరాలను పూర్తిగా నమోదు చేసి సంబంధిత బీఎల్‌ఓలకు అందజేయాలని సూచించారు.అలాగే మహేశ్వరం నియోజకవర్గంలోని 542 పోలింగ్ కేంద్రాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున నియమించబడిన 542 మంది బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు) అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేఎల్‌ఆర్ సూచించారు. బీఎల్‌ఓలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలు, ఫోటోలు, చిరునామాలు మరియు ఇతర సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా అవసరమైన సవరణలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా, ప్రతి 10 మంది బీఎల్‌ఏలకు ఒక ఇన్‌చార్జ్‌ను నియమించడం జరిగిందని కేఎల్‌ఆర్ గారు తెలిపారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న బీఎల్‌ఏలకు ఎలాంటి సందేహాలు, సాంకేతిక సమస్యలు లేదా విధానపరమైన అంశాలపై అవగాహన అవసరమైనా, వెంటనే తమకు కేటాయించిన సంబంధిత ఇన్‌చార్జ్‌ను సంప్రదించాలని సూచించారు. ఇన్‌చార్జ్‌లు బీఎల్‌ఏలకు నిరంతరం మార్గనిర్దేశనం చేస్తూ, కార్యక్రమం సమర్థవంతంగా అమలు అయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా చూడటమే లక్ష్యమని కేఎల్‌ఆర్ పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును మహేశ్వరం నియోజకవర్గంలోనే నమోదు చేసుకోవాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు రక్షణే మా లక్ష్యం. ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం. ప్రతి ఓటరు స్థానికంగానే నమోదు కావాలి" అని కేఎల్‌ఆర్ స్పష్టం చేశారు.

# డ్రగ్స్‌పై దండయాత్ర

### యువతకు హెచ్చరిక..

### -డ్రగ్స్‌కు దూరంగా ఉండండి..

### భవిష్యత్తును కాపాడుకోండి: లలిత కుమారి..

### -మాదకద్రవ్యాల నిర్మూలనకు యువతే కీలక శక్తి..



పటాన్‌చెరు, జూన్ 25 (ప్రజా కలం) ప్రతినిధి

మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును దెబ్బతీస్తూ సమాజ అభివృద్ధికి తీవ్ర ముప్పుగా మారుతున్న నేపథ్యంలో వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ సప్తాహ్--2026 కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని మహేశ్వర వైద్య కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్, వికసిత్ భారత్ కి పహచాన్ పోస్టర్‌ను లలిత కుమారి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు సమాజం దేశ అభివృద్ధికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ సప్తాహ్ ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడడం ప్రధాన లక్ష్యమని తెలిపారు మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి సకాలంలో సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 14446 జాతీయ వ్యసన విముక్తి సహాయవాణి సేవలను అందుబాటులో ఉంచిందని, అవసరమైన వారు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, విద్యాశాఖ ప్రతినిధి సిద్ధారెడ్డి, మహేశ్వర వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డీన్, పటాన్‌చెరు నిషేధ విభాగ ఉప నిరీక్షకుడు రాములు, బాలల సంరక్షణ అధికారి రత్నంతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# నీటిమీది రాతలు రేవంత్ ఎన్నికల హామీలు

## రాహుల్ బంధు ప్రారంభించి,రైతు బంధుకు ఫులిస్టాప్-కేటీఆర్




హైదరాబాద్, జూన్ 24 ప్రజాకలం ప్రతినిధి

కాంగ్రెస్ మోసపూరిత పాలనలో తెలంగాణ రాష్ట్రము తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని, రాష్ట్రంలో రైతన్నలకు ఇచ్చే రైతు బంధు పథకాన్ని బంద్ చేసి, ఆ నిధులను ఢిల్లీకి తరలిస్తూ రాహుల్ బంధును ప్రారంభించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి సగం పరిపాలనా కాలం ముగిసిపోతున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు.

సీఎం రేవంత్ రెడ్డి పదవిలోకి రాగానే తాను గుంపు మేస్త్రీనని, రియల్ ఎస్టేట్ గురించి తనకు బాగా తెలుసని ఫోజులు కొట్టారని, తీరా రెండున్నర సంవత్సరాల కాలంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టి లక్షలాది మంది ఉపాధిని దెబ్బతీశారని ఆరోపించారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వెనుకబడిన చేవెళ్ల ప్రాంతాన్ని పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేశామని..చందన్వెల్లి, సీతారాంపూర్ పరిధిలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి మైక్రోసాఫ్ట్, అమెజాన్, వెల్స్ పన్ వంటి దిగ్గజ అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చి వేలాది మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. కానీ నేడు హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్న రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనలో పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూలగొడుతున్నారని మండిపడ్డారు.

రాహుల్ ఖాతా లోకి రైతు బంధు

ఎన్నికల ప్రచారంలో రైతు బంధు ఆపడానికి మాకేమైనా దిమాక్ లేదా?అని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి.. ఈరోజు ఏ తెలివితో రైతు బంధు నిలిపివేశారో సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక్కడి రైతుల నిధులన్నీ టింగు టింగుమంటూ రాహుల్ గాంధీ ఖాతాలోకి చేరుతున్నాయని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం చేసిన అప్పులను సాకుగా చూపిస్తూ రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుం టున్నారని..బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతి రూపాయి అప్పు తెలంగాణ అభివృద్ధి,సంక్షేమానికి ఉపయోగపడిందని స్పష్టం చేశారు.గడిచిన రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 4 లక్షల కోట్ల అప్పుతో ఏం అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.రేవంత్ రెడ్డి రైతులకు ఒక్క రూపాయి ఇచ్చినా అది కేవలం ఎన్నికల లబ్ధి కోసమేనని దుయ్యబట్టారు.

?తెలంగాణలో ప్రస్తుతం '==' టాక్స్ (రాహుల్ రేవంత్ టాక్స్) దందా నడుస్తోందని, రైతన్నలకు ఎరువుల సంచులు ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు.. డబ్బుల సంచులతో ఢిల్లీకి వరుస కడుతున్నారని ఆరోపించారు. చేవెళ్ల వేదికగానే గతంలో దళితులకు, గిరిజనులకు డిక్లరేషన్ పేరిట దళిత బంధు ద్వారా 12 లక్షలు ఇస్తామని, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి.. ఇప్పుడు ఉన్న అసైన్డ్ భూములను కాంగ్రెస్ పార్టీ గుంజుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా కమల్ హాసన్ తరహాలో యాక్టింగ్ చేస్తూ గ్యారంటీ కార్డులను దాచుకోమన్నారని, ప్రతి ఇంటికి రూ.2.50 లక్షలు ఇస్తామని చెప్పి నమ్మించి గొంతు కోశారన్నారు. కాంగ్రెస్ పోవాలి, కెసిఆర్ రావాలి...

ఈ అరాచక, అవినీతి పాలనను చూసిన తర్వాతే రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి అని బలంగా కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు.

రాబోయే రోజుల్లో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడానికి పార్టీ కార్యకర్తలంతా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని.. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా,రాజకీయంగా తగిన అవకాశాలు కల్పిస్తానని అయన భరోసా ఇచ్చారు.ఈ సభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, నేతలు పట్లొల్లా కార్తీక్ రెడ్డి, పట్నం అవినాష్ రెడ్డి, రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# చీరల కోసం ఎదురుచూపు

### - అసంతృప్తిలో లబ్ధిదారులు

### చీరలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యేను నిలదీసిన మహిళలు



కంటోన్మెంట్, జూన్ 25,ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గం మారేడు పల్లి డివిజన్ లోని స్థానిక షేన్నయ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమం తీవ్ర గందరగోళానికి దారితీసింది. పంపిణీ పేరుతో భారీ ఏర్పాట్లు చేసినప్పటికీ,అధికారుల సరైన నిర్వహణ లోపం కారణంగా మహిళలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టపగలు మూడు గంటలకు పంపిణీ కేంద్రానికి పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరాగా, పంపిణీ ప్రక్రియలో విపరీతమైన జాప్యం, అవ్యవస్థ నెలకొనడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు మూడు నుంచి ఏడు గంటల పాటు వేచి చూసినప్పటికీ చీరలు అందకపోవడంతో విసిగిపోయిన మహిళలు నిర్వాహకులపై తిట్ల పురాణం మొదలు పెట్టారు. పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేపది మందికి చీరలు అందించి తిరిగి వెళుతున్న సమయంలో మహిళలు ఆయన వాహనాన్ని అడ్డుకుని నిలదీశారు. తమను గంటల తరబడి నిలబెట్టి ఇబ్బందులకు గురిచేశారని,సరైన సమాచారం కూడా ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెట్టారని తమ ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో వెనక్కి తగ్గిన ఎమ్మెల్యే.. మహిళలతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అప్పటికే తీవ్ర ఆలస్యం కావడంతో, విసుగు చెందిన కొందరు మహిళలు చీరలు తీసుకోకుండానే వెనుదిరిగారు. క్రమశిక్షణ లేని ఈ పంపిణీ ప్రక్రియ వల్ల మహిళలతో పాటు వయోవృద్ధులు, గర్భిణీలు తీవ్ర అవస్థలు పడ్డారు. ఎమ్మెల్యే కేవలం పేరుకు మాత్రమే చీరలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని లబ్ధిదారులు ఆరోపించారు.కాసేపు గ్రౌండ్ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, రంగంలోకి దిగిన పోలీసులు, స్థానిక నాయకులు మహిళలకు సర్దిచెప్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఏదేమైనా అధికారుల సమన్వయ లోపంపై మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.





Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com